సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
సంపుటి: 16 | సంచిక: 269
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | గురువారం 25 సెప్టెంబర్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## నూతన హైకోర్టు నిర్మాణానికి పూజ

### రాజేంద్రనగర్‌లో భవన నిర్మాణం
### వంద ఎకరాలలో భవనం ఏర్పాటు



రాజేంద్రనగర్‌లో నూతన హైకోర్టు భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన వంద ఎకరాల భూమిని హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు హైకోర్టు సీనియర్ న్యాయమూర్తులు జస్టిస్ శ్యాంకోశీ, జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి, ఏజీ సుదర్శన్‌రెడ్డి తదితరులతో కలిసి సీజే ఉన్నారు.

### లద్దాఖ్‌కు రాష్ట్ర హెూదాకు డిమాండ్

- లేహ్ నగరంలో చేపట్టిన నిరసనలు
- తీవ్ర హింసకు దారితీసిన నిరసనలు
- నలుగురి మృతి, 30మందికి గాయాలు

శ్రీనగర్,సెప్టెంబర్24(సాక్ష్యం): లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ లేహ్ నగరంలో చేపట్టిన నిరసన 2 లో

### ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

- మిగతావేవీ అత్యవసరంగా పరిగణించం
- సుప్రీం కోర్టు స్పష్టీకరణ

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 24(సాక్ష్యం): అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా 2 లో

### బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

- కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్,సెప్టెంబర్24(సాక్ష్యం): బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తూ ప్రభుత్వం తెస్తున్న జీవోపై హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సరికాదని పిల్ దాఖలు కాగా... బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. 2 లో

### ఇందిరమ్మ లబ్దిదారులకు నిధులు

- రూ. 1612.37 కోట్లు విడుదల

హైదరాబాద్,సెప్టెంబర్ 24(సాక్ష్యం): ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు రూ. 1612.37 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు- హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. అర్హులైన పేదలందరికీ సొంత ఇంటి వసతి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదనీ, 2 లో

# గ్రూప్-1 ఫలితాలు విడుదల

### అర్థరాత్రి తర్వాత టీజీపీఎస్సీ వెల్లడి
### హైకోర్టు ఆదేశాలతో నిర్ణయం
### 562 మంది అభ్యర్థుల ఎంపిక

హైదరాబాద్,సెప్టెంబర్ 24(సాక్ష్యం): టీజీపీఎస్సీకీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం అర్ధరాత్రి తర్వాత తెలంగాణ గ్రూప్-1 ఫలితాలను విడుదల చేసింది. గ్రూప్-1 నియామకాలు కొనసాగించవచ్చనే హైకోర్టు ఆదేశాలతో ఫలితాలు విడుదల చేశారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ఓ ప్రకటనలో తెలిపింది. మొత్తం 563 పోస్టులకు గాను 562 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. కాగా, గ్రూప్-1 ఫలితాల్లో లక్ష్మీదీపిక తొలి ర్యాంకు సాధించింది. ఎంపిక చేసుకున్న పోస్టుల ప్రాధాన్య క్రమం, ప్రధాన పరీక్షలో వచ్చిన మార్కుల మెరిట్, రిజర్వేషన్, రోస్టర్ ఆధారంగా ఆయా పోస్టులకు మిగతా 3 లో..





తెలంగాణలో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ విషయంలో టీజీపీఎస్సీకి హైకోర్టు నుంచి ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. టీజీపీఎస్సీ గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్ లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై దాఖలైన పిటిషన్లు, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ దాఖలు చేసిన పిటిషన్ల తదుపరి విచారణను వచ్చే నెల 15వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ గ్రూప్-1 జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయాలని, కుదరని పక్షంలో గ్రూప్1 మెయిన్స్ పరీక్షలను రద్దు చేసి తిరిగి 8 నెలల్లో రీఎగ్జామ్ నిర్వహించాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ నిర్ణయాన్ని టీజీపీఎస్సీ హైకోర్టులో సవాల్ చేసింది. దీంతో, ఉన్నత న్యాయస్థానం డివిజ్ బెంచ్ హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో గ్రూప్ 1 మెయిన్స్ ర్యాంకర్లకు భారీ ఊరట కలిగింది.

# గ్రూప్-1 విజేతలకు ఊరట

### పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే
### సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దుచేసిన ధర్మాసనం
### అక్టోబర్ 16కు విచారణ వాయిదా





హైదరాబాద్, సెప్టెంబర్ 24(సాక్ష్యం): గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. మిగతా 3 లో..

# మెడికల్ విద్య విస్తరణకు గ్రీన్ సిగ్నల్

- ఎంబీబీఎస్, పీజీ సీట్ల పెంపుకు సుముఖం
- 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు కేటాయింపు
- 5,023 ఎంబీబీఎస్ సీట్లు పెంపుకు పచ్చజెండా
- ప్రాయోజిత పథకం ద్వారా 15,034.50 కోట్లు
- గ్రామీణ ఆరోగ్య సంరక్షణకు కేంద్రం అడుగులు
- ఎన్నికల దృష్ట్యా బీహార్‌కు కేంద్రం వరాల జల్లు
- ఎన్నికల దృష్ట్యా పలు ప్రాజెక్టులకు ఆమోదం
- కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడి
- కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర కేబినెట్
- రైల్వే ఉద్యోగులకు కేంద్రం దీపావళి కానుక
- 78 రోజుల జీతం బోనస్‌గా కేటాయిస్తూ ప్రకటన





న్యూఢిల్లీ,సెప్టెంబర్24(సాక్ష్యం): అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. రాష్ట్రంలో సుమారు రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు దేశవ్యాప్తంగా వైద్యవిద్య సీట్ల పెంపునకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మిగతా 2 లో..

# బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

- అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు
- నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బీజేపీ
- ఎన్‌డిఎలో తారాస్థాయికి అంతర్గత కలహాలు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే




పాట్నా,సెప్టెంబర్24(సాక్ష్యం): బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను మిగతా 2 లో..

## గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

- ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం
- వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- గిగ్ వర్కర్లకు కేటీఆర్ భరోసా



హైదరాబాద్,సెప్టెంబర్24(సాక్ష్యం): గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మిగతా 3 లో..



# సంపాదకీయం

## పన్నుల తగ్గింపు.. సంస్కరణ అవుతుందా?

జిఎస్టీ తగ్గింపును సంస్కరణలుగా చెప్పుకుంటూ....ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. ఇది ఎలా సంస్కరణ అవుతుందో ప్రధాని మోడీ, ఆయనను కీర్తిస్తున్న వారు చెప్పాలి. ప్రజలు కట్టే పన్నులతో అభివృద్ధి చేశామని చెబుతున్న వారు ఎంతగా వంచిస్తున్నారో అర్థం చేసుకోవాలి. ఎంపిలు, ఎమ్మెల్యేల జీతాలు తగ్గిస్తే సంస్కరణ అనుకోవాలి. వారికి పెన్షన్లు తొలగిస్తే అది కూడా ఓ సంస్కరణగా భావించవచ్చు. గవర్నర్ వ్యవస్థను తొలగిస్తే సంస్కరణ అనుకోవాలి. ఆరోవేలుగా ఉన్న శాసనసన మండలులను రద్దు చేస్తే అదీ ఓ సంస్కరణ అనుకోవాలి. అలాగే ఎంపిటిసి, జడ్పీటిసిలను రద్దు చేసినా ఓ సంస్కరణగానే గుర్తించాలి. ఇకపోతే ఉచిత పథకాలను రద్దుచేస్తే సంస్కరణలు అనుకోవచ్చు. కానీ ఇవేవీ చేయకుండా 8ఏళ్ల క్రితం జిఎస్టీని తీసుకుని వస్తూ..ఒకే దేశం ఒకే పన్ను అంటూ గొప్పలు చెప్పుకుని ప్రజలను పన్నుల రూపంలో పీల్చి పిప్పి చేశారు. కానీ ఏనాడు తగ్గించమని అడిగినా ససేమిరా అన్నారు. హెల్త్ స్కీమ్‌లు, ఇన్సూరెన్స్‌ల పైన వేసిన జిఎస్టీని తగ్గించమని పార్లమెంట్ వేదికగా కోరితే నిర్ద్వందంగా తిరస్కరించిన ఘనత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ది. కనీసం ఆలోచిస్తామని కూడా చెప్పలేదు. స్వయంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నో చెప్పారు. అలాంటి వారు ఇవాళ ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో జిఎస్టీ స్లాబులను తగ్గించారు. ఇదికేవలం పెంచిన దాంటలో తగ్గింపు మాత్రమే. ఇది సంస్కరణ ఎలా అవుతుందో చెప్పాలి. మోడీని సమర్థిస్తూ..నిత్యం కీర్తిస్తున్న చంద్రబాబు సైతం గొప్ప ఆర్థిక సంస్కరణగా చెప్పుకోవడం, అసెంబ్లీలో తీర్మానం చేయడం విడ్డూరం కాక మరోటి కాదు. ఉమ్మడి ఎపిలో బియ్యం ధరలను పెంచిన చంద్రబాబు ఇప్పుడు ఎందుకు పెంచడం లేదో చెప్పాలి. ఏళ్ల తరబడి ప్రజలను పీల్చి పిప్పి చేసిన అనంతరం వస్తు సేవల పన్ను విధానంలో కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా తీసుకువచ్చిన మార్పుల తీరు చూస్తుంటే ఎంతగా రాజకీయ చతురత చూపాలనుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ చర్యతో భారీ మొత్తంలో పన్నులు తగ్గాయని, సామాన్యులు పండగ చేసుకోవచ్చని పాలకులు చెబుతున్న ప్పటికీ వాటి ఫలితాలు సామాన్యులకు అందడంపై సందేహాలు నెలకొన్నాయి. అయినా ఇంతకాలం ఎందుకు పండగ చేసుకోనీయలేదన్న ప్రశ్నలకుకూడా సమాధానం రావాలి. ఈ నెల 22వ తేదీ నుండి నూతన జిఎస్‌టి విధానం అమలులోకి రాగా, ఒక రోజు ముందు దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దసరా, దీపావళి పండగ సీజన్‌ను 'జిఎస్‌టి సేవింగ్స్ ఫెస్టివల్'గా అభివర్ణించడం మసిపూసి మారేడు కాయ చేయడం అంటారు. ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీని అభినందిస్తూ అసెంబ్లీ ఉభయ సభల్లోనూ తీర్మానాలు చేసింది. శాసనసభలో జిఎస్‌టి 2.0 వల్ల కలిగే ప్రయోజనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుదీర్ఘ ప్రసంగం చేశారు. అయితే, ప్రధాని నరేంద్రమోడీగానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ ఇన్ని సంవత్సరాల పాటు ప్రజలపై మోపిన భారాన్ని గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం గమనార్హం. అలాగే ఒక కుటుంబానికి కలిగే ప్రయోజనం ఎంతో కూడా వారు చెప్పలేదు. నిజానికి, ఏ వస్తువుపై ఎంత ధర తగ్గుతుందన్న నిర్దిష్టమైన వివరాలను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెల్లడించడంలేదు. ఇప్పటికీ షాపుల వారు మాత్రం పాత ధరలనే అమ్ముతున్నారు. జిఎస్టీ మార్పులపై ప్రకటన చేయడం లేదు. టీవీ షోరూమ్‌లు, కార్ల షోరూమ్‌లలో మాత్రం కొంత హడావిడి కనిపిస్తోంది. ఏకీకృత పన్ను విధానం పేరుతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం జిఎస్‌టిని 2017లో దేశంపై నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం రుద్దింది. దశాబ్దాలుగా అనుసరించిన ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా సామాన్యుడి కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గింది. జిఎస్‌టిలో ఉన్న సంక్లిష్టత, అపరిమిత శ్లాబుల కారణంగా నిత్యావసర ధరలు భారీగా పెరిగి దేశ వ్యాప్తంగా గగ్గోలు చెరేగింది. ప్రతిపక్షాలు దీనిని గబ్బర్‌సింగ్ ట్యాక్స్‌గా అభివర్ణించాయి. మరోవైపు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా తగ్గాయి. అదే సమయంలో ట్రంప్ టారిఫ్‌ల ప్రభావమూ పడింది. దీంతో ప్రజల ప్రయోజనాలు ఎలా ఉన్నప్పటికీ కార్పొరేట్ల కోసమైనా దేశీయ మార్కెట్‌ను పెంచడం కోసం జిఎస్‌టిని తగ్గించక తప్పనిస్థితి ఏర్పడింది. వారికి లాభం చేకూర్చా లంటే జిఎస్టీ తగ్గించాలన్న పరిస్థితి ఎదురయ్యింది. దీనికితోడు చుట్టుపక్కల దేశాల్లో ప్రజల్లో అసహనం పెల్లుబికింది. ఇవన్నీ గమనించిన ఏలినవారు జిఎస్టీ తగ్గించడం తప్పదని గుర్తించారు. కార్పోరేట్లు కూడా ధరల తగ్గింపు గురించి ఇచ్చిన సూచనలు పాటించారని అర్థం అవుతోంది. అదే సమయంలో ధరలను నేరుగా తగ్గించే అవకాశాలను మాత్రం పరిశీలించడం లేదు. స్టీలు, సిమెంట్, ఔషధాల ధరలను తగ్గించడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 55 లక్షల కోట్ల రూపాయలను గత ఏడు సంవత్సరాల్లో జిఎస్‌టి ద్వారా ప్రజల మూలుగలు పిండి మోడీ సర్కారు వసూలు చేసింది. దేశంలో కోట్లాది మందికి ఉపాధి కల్పించే చేనేత రంగానికి అవసరమయ్యే ముడి సరుకులను అదే శ్లాబులో ఉంచారు. కొన్ని రకాల ఔషధాలను జీరో శ్లాబులో ఉంచినట్లు- చెబుతున్నప్పటికి, వాటి తయారీకవసరమైన ముడి పదార్థాలపై పన్ను విధించారు. జిఎస్‌టి అమలులోకి వచ్చిన 24 గంటల తరువాత కూడా పాలతో పాటు- నిత్యావసర వస్తువుల ధరలు తగ్గలేదు. పాత స్టాక్‌కు తగ్గింపు వర్తించదని అంటున్నారు. పలు సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను కొద్ది రోజుల కిందటే పెంచాయి. వీటిపై జిఎస్‌టిని తగ్గించినా,పెద్దగా ఫలితం కనిపించడంలేదు. సామాన్యుడికి ప్రయోజనం కలిగించాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఏమాత్రం ఉన్నా జిఎస్‌టి రేట్ల తగ్గింపు వివరాలను నిర్దిష్టంగా సరుకుల వారీగా ప్రకటించాలి. అలాగే కరోనా తరవాత ఇబ్బడిముబ్బడిగా పెంచిన ఔషధాల ధరలను తగ్గించాలి. రాజకీయనాయకులు జీతభత్యాలను వెంటనే తగ్గించాలి. రాజకీయ నాయకులకు పెన్షన్లు ఎత్తేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. అప్పుడే దేశీయ ఉత్పత్తులకు, ఎంఎస్‌ఎంఇలకు ఊతం లభిస్తుంది. ఈవిషయాలపై స్పష్టత ఇస్తే..అందుకు అడుగులు వేస్తే వాటిని మాత్రమే సంస్కరణలు అనవచ్చు.

# మెడికల్ విద్య విస్తరణకు గ్రీన్ సిగ్నల్

**మొదటిపేజీ తరువాయి..**

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. బిహార్‌లో రైల్వేకు సంబంధించి రూ.2192 కోట్లతో భక్తియార్‌పుర్-రాజ్‌గిర్-తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్-అరెరాజ్-బెతియా మధ్య రూ.3822 కోట్లతో 78.9 కి.మీ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నా-బెతియా మధ్య కనెక్టివిటీ- మెరుగు పడుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీటితోపాటు- దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు- కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం మూడో ఫేజ్ కింద 2028-29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది. దేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్లలో భారీ పెంపునకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచడానికి, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ కోసం సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫలితంగా దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు వీలవుతుంది సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ 3వ దశ కింద ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడేషన్ ద్వారా 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు-, 5,023 ఎంబీబీఎస్ సీట్లు- పెంచేందుకు ఆమోదం తెలిపింది. తాజా




మార్పులతో దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్లు- 1,18,190కి, పీజీ సీట్లు- 74,306కి చేరుకుంటాయి. మొత్తం రూ.15,034.50 కోట్ల బడ్జెట్ (2025-26 నుంచి 2028-29 వరకు)తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ఇందులో కేంద్రం వాటా రూ.10,303.20 కోట్లు- కాగా.. రాష్ట్రాల వాటా రూ.4,731.30 కోట్లు. ఈ విస్తరణ వైద్యులు, స్పెషలిస్టుల సంఖ్యను పెంచి గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మెరుగుపరుస్తుంది. ఇది విద్యార్థులకు మరిన్ని వైద్య వృత్తి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టించడంతోపాటు- భారతదేశాన్ని సరసమైన ఆరోగ్య సేవల గ్లోబల్ హబ్‌గా మార్చుతుంది. ఇప్పటికే దేశంలో 808 మెడికల్ కళాశాలలో 1,23,700 ఎంబీబీఎస్ సీట్లు- ఉన్నప్పటికీ, డిమాండ్‌కు తగ్గట్టు సామర్థం పెంచడం అవసరమని ప్రభుత్వం గుర్తించింది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మార్పుల అమలుకు మార్గదర్శకాలు వెంటనే జారీ చేస్తుంది. ఈ నిర్ణయం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ లక్ష్యాన్ని సాకారం చేస్తూ, దేశ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని నిపుణులు అంటున్నారు.

దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే ఉద్యోగుల ఇళ్లలో దీపావళి సంబరాలు ముందుగానే మొదలయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్పాదకత ఆధారిత బోనస్ (పీఎల్‌బీ) వారి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపింది. ఉద్యోగులకు 78 రోజుల వేతనాన్ని బోనస్‌గా ఇవ్వాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయంపై సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇది తమకు ప్రభుత్వం ఇచ్చిన అతిపెద్ద పండుగ కానుక అని అభివర్ణిస్తున్నారు. బుధవారం కేబినెట్ ఆమోదం తెలిపిన ఈ బోనస్ ప్రకటనతో రైల్వే ఉద్యోగుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. ఈ నిర్ణయం పండుగ సీజన్‌లో తమకు, తమ కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ట్రైన్ మేనేజర్ అమిత్ కుమార్ తెలిపారు. ఇందుకు భారత ప్రభుత్వానికి, రైల్వే శాఖకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. న్యూఢిల్లీ స్టేషన్ మాస్టర్ అంకితా యాదవ్ మాట్లాడుతూ, "ఈ బోనస్ మాకు ఒక పండుగ బహుమతి లాంటిది. ఈ నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి మా ధన్యవాదాలు" అని అన్నారు.దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రభుత్వం రైల్వేల రూపురేఖలను మార్చివేసిందని మరో ట్రైన్ మేనేజర్ నరేశ్ కుమార్ పేర్కొన్నారు. "దేశవ్యాప్తంగా వందే భారత్ రైళ్ల సంఖ్య పెరుగుతోంది. ఇలాంటి సమయంలో 78 రోజుల బోనస్ ఇవ్వడం అభినందనీయం. దీపావళికి ముందే ఇంత పెద్ద బహుమతి ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి మేం రుణపడి ఉంటాం" అని ఆయన అభిప్రాయపడ్డారు.కరోనా మహమ్మారి తర్వాత ఆర్థికంగా కొంత ఒత్తిడిని ఎదుర్కొన్నామని, ఈ బోనస్ తమ ఆనందాన్ని రెట్టింపు చేసిందని కౌన్సిలర్ కమ్ ట్రైన్ మేనేజర్ ఓం ప్రకాశ్ శుక్లా అన్నారు. ఈ డబ్బుతో పండుగ షాపింగ్ చేసి ఇంటికి కొత్త వస్తువులు కొనుగోలు చేస్తామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ బోనస్‌తో తన పిల్లలను విహారయాత్రకు తీసుకెళ్తానని రిటైర్ కానున్న ఉద్యోగి రాజేశ్ కుమార్ తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయం వల్ల తమ పండుగను మరింత ఘనంగా జరుపుకోగలమని స్టేషన్ సూపరింటెండెంట్ నరేంద్ర కుమార్ రావత్, ఆపరేటింగ్ అసిస్టెంట్ కృష్ణ వంటి పలువురు ఉద్యోగులు తమ సంతోషాన్ని పంచుకున్నారు.



# బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు



**మొదటిపేజీ తరువాయి..**

కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్‌పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పించాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడమేనని అన్నారు. ప్రజలు బహిరంగంగానే మోడీ తీరును ఎండగడుతున్నారని మండిపడ్డారు.

## బీజేపీ, బీఆర్ఎస్, విమర్శకులకు చెంపపెట్టు

హైదరాబాద్,సెప్టెంబర్24(సాక్ష్యం): గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలపై తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ బుధవారం ఇచ్చిన తీర్పు విమర్శకులకు కనువిప్పుకావాలని కాంగ్రెస్ తెలిపింది. ఈ అంశంపై అధికార కాంగ్రెస్ పార్టీ స్పందించింది. బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని బద్నాం చేద్దామనుకున్న వాళ్లకి.. ఈ కోర్టు తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. గ్రూప్ -1 ర్యాంకర్లపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలు నీచ రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాదు.. ఈ పరీక్షల రద్దు చేయడం ద్వారా ర్యాంకర్ల తల్లిదండ్రులను తీవ్ర ఆవేదనకు గురిచేశారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత.. బీఆర్ఎస్ పార్టీ ఒక్క గ్రూప్ -1 పోస్టు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఉద్యోగాలు రాకుండా అడ్డుకొని.. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటు-న్నారంటూ బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. అలాంటి వేళ.. కోర్టు తీర్పుతో న్యాయస్థానాలపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని సామా రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గ్రూప్ 1 మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని.. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలను రద్దు చేయాలంటూ కొందరు అభ్యర్థులు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ బెంచ్ ధర్మాసనం.. ఈ పరీక్షల జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయించాలని.. లేకుంటే ఆ పరీక్షలను రద్దు చేసి తాజాగా నిర్వహించాలంటూ కీలక తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్ణయించింది. అందులో భాగం దీనిపై తెలంగాణ హైకోర్టును టీ-జీపీఎస్సీ ఆశ్రయించింది. ఇక మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల్లో పలువురు హైకోర్టును ఆశ్రయించారు.

# బీజేపీ క్రమంగా బలపడుతోంది

హైదరాబాద్,సెప్టెంబర్ 24(సాక్ష్యం): తెలంగాణలో బీజేపీ క్రమంగా ఎదుగుతోందని, ఒకప్పుడు గ్రామాల్లో ఒకటి రెండు ఓట్లు వచ్చిన చోట ఇప్పుడు వందల సంఖ్యలో ఓట్లు



వస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని గుర్తించారని, గెలుపు చూస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో వచ్చే అన్ని ఎన్నికలను గెలువడంతో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించబోతున్నామని భరోసా ఇచ్చారు. మోడీ పాలన, బిజెపి పనితీరు ఇందుకు నిదర్శనమని అన్నారు. రామచందర్ రావు అధ్యక్షతన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా.. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చారని కాంగ్రెస్, కేసీఆర్ తెచ్చారని బీఆర్ఎస్ చెబుతున్నాయని.. కానీ, పార్లమెంట్‌లో బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. గత పదేళ్లుగా పాలకులు మాటలతో మభ్యపెట్టారని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషన్ కూడా అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయని, గ్రూప్-1 పోస్టులను భర్తీ చేయలేకపోతున్నాయని అన్నారు. అలాగే బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని, అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం తెచ్చిందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తుందని, జీఓ ఇస్తే తాము కూడా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ వల్ల అన్ని వర్గాల ప్రజలకు లాభం చేకూరిందని, నిత్యావసరాలు తక్కువ ధరలకు దొరకడానికి మోడీయే కారణమని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ వంటి కేంద్ర పథకాలు తెలంగాణలో ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. ఇంకా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లోటు- చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. ఎరువుల కొరత రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా లోపమేనని అన్నారు. ఆఫీస్ బేరర్లు హైదరాబాద్‌ను వదిలి గ్రామాలకు వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కేంద్రం చేస్తున్న పనులను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఇక రాష్ట్రంలోని స్థానిక ఎన్నికలను ఆపొద్దని, వాటిలో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కిషన్ రెడ్డి నాయకత్వంలో వంద శాతం బీజేపీ గెలుస్తుందని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆట చేతగాక కిషన్ రెడ్డిపై మాట్లాడుతున్నారని విమర్శించారు.

## లద్దాఖ్‌కు రాష్ట్ర హోదాకు డిమాండ్

**మొదటిపేజీ తరువాయి..**

కార్యక్రమాలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మృతి చెందారు. మరో 30 మందికి గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. అయితే, పోలీసులు జరిపిన కాల్పుల్లోనే నలుగురు యువకులు మృతిచెందారని, గాయపడిన వారి సంఖ్య ఎక్కువ ఉందని ఆందోళనకారులు ఆరోపించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదాతోపాటు- ఆరో షెడ్యూల్ పొడిగింపు డిమాండ్ చేస్తూ స్థానికంగా కొంతకాలంగా స్థానికంగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సెప్టెంబర్ 10 నుంచి ఓ పదిహేను మంది ఆమరణ దీక్షకు దిగారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా మారడంతో సెప్టెంబర్ 23 సాయంత్రం వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో లద్దాఖ్ అపెక్స్ బాడీ యువజన విభాగం తాజా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే లేహ్ నగరంలో అనేక మంది వీధుల్లోకి వచ్చి ఆందోళన చేపట్టారు. వీరిని చెదరగొట్టేందుకు వచ్చిన భద్రతా దళాలపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. స్థానిక భాజపా కార్యాలయానికి, పోలీసు వాహనాలకు నిప్పు పెట్టారు. ఒక్కసారిగా పరిస్థితులు హింసాత్మకంగా మారాయి. వీటిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించిన పోలీసులు ఫైరింగ్ చేశారు. అనంతరం లేహ్ జిల్లాలో నిషేధాజ్ఞలు విధించారు. లేహ్‌లో చోటు-చేసుకున్న హింసపై పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనలు ఎలాంటి ఫలితాలు ఇవ్వకపోవడంతోనే యువత నిస్పృహ చెందారన్నారు. ఇవే తాజా ఘటనలకు దారితీశాయన్న ఆయన.. పలువురు యువకులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్ కు రాష్ట్ర హోదా కల్పించాలనే డిమాండ్‌తో చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో పర్యావరణ ఉద్యమకారుడు సోనం వాంగ్‌చుక్ 15 రోజులుగా సాగిస్తున్న నిరాహార దీక్షను విరమించారు. రాష్ట్ర హోదా డిమాండ్ చేస్తూ లెహ్ నగరంలో పెద్ద ఎత్తున ఆందోళనకారులు బుధవారంనాడు రోడ్లపైకి వచ్చారు. పోలీసులతో ఘర్షణకు దిగడం, రాళ్లు రువ్వడం, సీఆర్‌పీఎఫ్ వాహనంతో పాటు- బీజేపీ కార్యాలయానికి నిప్పుపెట్టడం వంటి హింసాత్మక చర్యలకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది. ఈ నేపథ్యంలో ఉద్యమం హింసాత్మక రూపు దాల్చడంతో తన నిరాహార దీక్షను విరమిస్తున్నట్టు- సోనం వాంగ్‌చుగ్ ప్రకటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వీడియో పోస్ట్ చేశారు.

## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

**మొదటిపేజీ తరువాయి..**

విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీ-సు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

**మొదటిపేజీ తరువాయి..**

ఈ క్రమంలో పిటిషనర్లపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో కథనాల ఆధారంగా పిల్ ఎలా వేస్తారని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికల్లో వచ్చిన వార్తలను పరిగణలోకి తీసుకోలేమని స్పష్టం చేస్తూ.. రిజర్వేషన్ల అంశంపై దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వుల జారీ చేసింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఆదేశాలు ఇవ్వాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకోవాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. రిజర్వేషన్లు 50 శాతానికి మించితే స్థానిక సంస్థల్లో ఇతర వర్గాలకు అన్యాయం జరుగుతుందని పిటిషనర్లు పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇస్తే 50 శాతం దాటు-తుందని.. సుప్రీంకోర్టు తీర్పు, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 50 శాతం మించకూడదని పిటిషన్లు వేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఆ రెండు పిటిషన్లను కొట్టివేసింది.

## ఇందిరమ్మ లబ్దిదారులకు నిధులు

**మొదటిపేజీ తరువాయి..**

ఈ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.12 లక్షల ఇళ్ల పనులు ప్రారంభం కాగా, ఇంతవరకు సుమారు ఒక లక్షా యాభై వేలకు పైగా చెల్లింపులు చేసినట్లు- ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటి నిర్మాణపు పనుల దశలను బట్టి లబ్ధిదారులకు విడతల వారీగా మొత్తం 5 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నామని వివరించారు.లబ్ధిదారుల్లో ఎవరికైనా బిల్లు మొత్తం జమ



కానిపక్షంలో, వారు తమ అక్కౌంట్ ఉన్న బ్యాంకుకు వెళ్లి ఆధార్ నెంబర్ ను ఖాతాకు అనుసంధానించుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 వేల పైచిలుకు గ్రామాలు, సుమారు 4 వేల మున్సిపల్ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులు జోరుగా సాగుతున్నాయని, అనేక ప్రాంతాల్లో ప్రతినిత్యం ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పూర్తి పారదర్శకమైన విధానంతో, అధునాతన టెక్నాలజీని వినియోగించుకుంటూ ప్రతి సోమవారం నాడు లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ వారంలోనే (24 ÷ూ।÷ఔ నాటికి) రికార్డు స్థాయిలో 17 వేల ఇండ్ల పురోగతికి సంబంధించిన బిల్లుల నిమిత్తం రూ.188.35 కోట్లను లబ్ధిదారులకు విడుదల చేసినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

## గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా హైదరాబాద్

హైదరాబాద్,సెప్టెంబర్ 24(సాక్షం): హైదరాబాద్‌ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిటీ - సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు- ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉ



ద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. జలంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు- చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఇది హైదరాబాద్‌కు ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం అని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు- చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు-) పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. ఐటీ-, సప్లై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. హైదరాబాద్ 'గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్' రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోందని, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్' గా రూపాంతరం చెందుతోందని వివరించారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ- సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్స్, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు. హెచ్ సి ఏ హెల్త్‌కేర్ ఓ ప్రముఖ అమెరికన్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ కేపబిలిటీ- సెంటర్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగాలలో ప్రతిభావంతులను తీర్చిదిద్దడంపై దృష్టి సారించనుంది. కాగా జీసీసీ, హెచ్ సి ఏ హెల్త్‌కేర్ కెపబిలిటీ- సెంటర్ గ్లోబల్ ఆపరేషన్స్‌కు కీలకమైన హబ్‌గా పని చేస్తుంది. టెక్నలాజికల్ ఆవిష్కరణలను ప్రోత్సహించి అధిక నాణ్యత గల హెల్త్‌కేర్ అందించేందుకు ఈ సెంటర్ దన్నుగా పని చేయనుంది. 2025 చివరి నాటికి హెచ్‌సీఏ హెల్త్ కేర్ గ్లోబర్ కేపబిలిటీ- సెంటర్ హైదరాబాద్‌లో 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఒక్క ఏడాదిలోనే 1,200 మందికి ఉద్యోగ అవకాశాలు 2026 నాటికి మరో 3 వేల మందికి జాబ్స్ రానున్నాయి.

# గ్రూప్-1 విజేతలకు ఊరట

మొదటిపేజీ తరువాయి..

అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది.(గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెల్లో పునమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్టును సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో ప్రక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ.. మాల్ ప్రాక్టీస్, పేపర్ లీకేజీలాంటి ఘటనలు ఏమైనా చోటు- చేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు- జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టడం సరికాదని ఏజీ తెలిపారు. హాల్ టికెట్లు జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాలు కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట లభించింది. ఈ తీర్పుతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# గ్రూప్-1 ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

ఎంపికైన వారి వివరాలు వెల్లడించింది. మొత్తం 563 పోస్టుల్లో 562 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసినట్టు టీజీపీఎస్సీ సెక్రటరీ బుర్రా వెంకటేశం తెలిపారు. మరో ఒక పోస్టును న్యాయవివాదం నేపథ్యంలో విత్‌హెల్డ్‌లో పెట్టినట్టు పేర్కొన్నారు. గ్రూప్-1లో టాప్-10 ర్యాంకులు సాధించిన అభ్యర్థులు ఆర్డీవో పోస్టులు ఎంపిక చేసుకున్నారని చెప్పారు. టాప్-10 ర్యాంకులను వరుసగా లక్ష్మీదీపిక, దాడి వెంకటరమణ, వంశీకృష్ణారెడ్డి, జిన్నా తేజస్విని, కృతిక, హర్షవర్ధన్, అనూష నిఖిత, భవ్య, శ్రీకృష్ణసాయి సాధించారన్నారు. తుది ఎంపికలు హైకోర్టు తుదితీర్పునకు లోబడి ఉంటాయని ప్రకటించారు. హైకోర్టు సీజే ధర్మాసనం సింగిల్ బడ్జి ఇచ్చిన తీర్పును బుధవారం నిలిపివేయడంతో టీజీపీఎస్సీ ఫలితాలు వెల్లడికి మార్గం సుగమం అయింది. తీర్పు వెలువడినప్పటి నుంచి బుర్రా వెంకటేశం ఆధ్వర్యంలోని బోర్డు సమావేశమై ఫలితాలు వెల్లడించాలని నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు కసరత్తు చేసి తుది ఎంపిక జాబితాను




ప్రకటించింది. ఎంపికైన అభ్యర్థుల్లో ఎవరైనా తప్పుడు సమాచారం ఇచ్చినట్లు వెల్లడైతే వారి నియామకాలు ఏక్షణమైనా రద్దు చేయడంతో పాటు టీజీపిఎస్సీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషన్ స్పష్టం చేసింది. తుది ఎంపికలో మల్టీజోన్-1లో 258, మల్టీజోన్-2లో 304 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసింది. గ్రూప్-1 ప్రధాన పరీక్షల్లో మొత్తం 900 మార్కులకు 550 మార్కులతో మల్టీజోన్-2 కేటగిరిలో హైదరాబాద్ ఏఎల్రావు నగర్కు చెందిన లక్ష్మీదీపిక రాష్ట్ర టాపర్గా నిలిచారు. ఉ స్మానియాలో వైద్యవిద్య పూర్తిచేసిన ఆమె గ్రూప్-1 ప్రధాన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపించారు. తుది ఎంపికలో ఆమె ఆర్డీవో పోస్టుకు ఎంపికయ్యారు. మల్టీజోన్-1 కేటగిరీలో టాపర్గా నిలిచిన హనుమకొండ జిల్లాకు చెందిన తేజస్విని రాతపరీక్షల్లో 532 మార్కులు సాధించారు. ప్రస్తుతం ఆమె మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. తాజా తుది ఎంపికలో ఆమెకు ఆర్డీవో పోస్టు లభించింది. నల్గొండ జిల్లాకు చెందిన దాడి వెంకటరమణ 585.5 మార్కులతో రాష్ట్రస్థాయి రెండో ర్యాంకు సాధించి ఆర్డీవో పోస్టు సాధించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత గ్రూప్-1 పోస్టుల నియామకాలు చేపట్టడం ఇదే తొలిసారి.

# గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు-, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు- మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు.

గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీ-ఆర్ తెలిపారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవా-టైపోయిందని, కాంగ్రెస్ కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్క్లంల్గ÷న అహ్మద్ బిన్ అబ్దుల్ ఖదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ...5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు. వీరి కుటు-ంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన గిగ్ వర్కర్స్ కుటు-ంబాలకు తక్షణమే ...5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేశారు.



# మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

ఖమ్మం,సెప్టెంబర్24(సాక్షం): ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉధృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపునకు గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌళిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు- లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు-బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటు-న్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు- అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటు-ంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్‌మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుండి గరిష్టంగా 10 వేల క్యూమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగుకు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది. మున్నేరు వాగు వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రూ.525.36 కోట్ల వ్యయంతో మున్నేరు వాగు కు రెండు వైపుల నిర్మాణం పనులను 2024 మార్చి నెలలో ప్రారంభించారు. మున్నేరు వాగుకు రెండు వైపుల ఖమ్మం రూరల్ మండలంలో 8.5 కిలోమీటర్లు, ఖమ్మం అర్బన్ మండలంలో 8.5 కిలోమీటర్లు మొత్తం 17 కిలోమీటర్లు పొడవున 10-15 మీటర్ల ఎత్తున రి-టైనింగ్ వాల్ తో పాటు-, సర్వీసు రోడ్డు , డ్రైనేజ్ వ్యవస్థ సదుపాయంతో ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. పనుల నాణ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. వరంగల్ కఠఃు నిపుణులతో పనుల ప్రమాణాలను తనిఖీ చేయిస్తున్నది. పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నారు.

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
రిజిష్టర్డ్ కార్యాలయం: IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పొరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. ఫోన్ నంబర్: 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

సవరణ

మా రుణగ్రహీత వేల్పుల శ్రీకాంత్ & అజ్మీరా రమాదేవి వారి స్వాధీన నోటీసు ఈ ఆంగ్ల వార్తాపత్రిక (ద సౌత్ ఇండియా టైమ్స్)లో 23/09/2025న ప్రచురించబడింది కానీ ఆ ప్రకటన స్థానిక వార్తాపత్రికలో ప్రచురించబడలేదు, కాబట్టి దీనిని ఇలా చదువుకోగలరు.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)

అయితే, కింద సంతకంకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) కింద మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MAHOFIN) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నిబంధన 9తో సహ సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మరియు దానిపై వడ్డీ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న నిబంధనలలోని *[చట్టం] 9వ నియమంతో చదవబడిన సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని సింబాలిక్ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు క్రింద పేర్కొన్న విధంగా సంబంధిత ప్రతి ఆస్తికి మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి:

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|
| 1 | వేల్పుల శ్రీకాంత్ వేల్పుల మైసవ్వ గాలిపల్లి రాజు /NHL01090008017/ కరీంనగర్ | సిద్దిపేట జిల్లా కోహెడ గ్రామం, తెలంగాణ -505473 లోని సర్వే నం. 550, ఇంటి నెం. 10-2 యొక్క 90.00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC ఇంటి యావత్తు. తూర్పు - పొన్నాల యెల్లయ్య ఇల్లు, పడమర - వేల్పుల పర్శరాములు బహిరంగ స్థలం, దక్షిణం - రోడ్డు, ఉత్తరం - వేల్పుల లింగయ్య ఇల్లు | 18-06-2025 & రూ. 705348/- | 17-09-2025 |
| 2 | అజ్మీరా రమాదేవి జాతోత్ జవహర్‌లాల్ అజ్మీరా రమేష్ నాయక్ /NLAP0111013373/ తిరుమల టాలీస్ × రోడ్ | గొల్లబుద్ధం గ్రామం మరియు గ్రామపంచాయత్, భూపాలపల్లి మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, తెలంగాణ, పిన్: 506169 గ్రామపంచాయతీ డోర్ నెం. 7-7/1B, 304.30 చదరపు మీటర్లకు సమానమైన 364.72 చదరపు గజాల విస్తీర్ణంలో మొత్తం బిల్టప్ ఏరియా 1227.67 చదరపు అడుగుల ACC షీట్ల పైకప్పుతో కూడిన ఇల్లు యావత్తు తూర్పు-గుగులోతు రూప ఇల్లు, పడమర-ఓపెన్ ప్లాట్, దక్షిణ-సిసి రోడ్, ఉత్తరం-గుగులోత్ సమ్మయ్య ఇల్లు | 18-06-2025 & రూ. 692885/- | 17-09-2025 |

నోటీసులోని మిగతా వివరాల్లో ఎలాంటి మార్పు లేదు.
తేది: 25 సెప్టెంబర్ 2025 | ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
(A Govt. of India Undertaking)
బ్రాంచ్ పేరు - చేర్యాల
సర్వే నం. 1339, న్యూ ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, చేర్యాల-506223, సిద్దిపేట జిల్లా
కాంటాక్ట్ నం.: 7981363970

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధన 8 (6) నిబంధనతో చదవబడిన ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా శ్రీ వల్లాల ప్రదీప్ కుమార్ తండ్రి వల్లాల సీతారాములు (రుణగ్రహీత) & శ్రీమతి వల్లాల మంజుల (సహ-రుణగ్రహీత) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ. 14,57,157.65 (04-11-2024 నాటికి రూపాయలు పద్నాలుగు లక్షల యాభై ఏడు వేల ఒకవంద యాభై ఏడు మరియు అరవై ఐదు పైసలు)+ వడ్డీ + ఇతర వ్యయాల రికవరీ కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేర్యాల బ్రాంచ్ కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా సింబాలిక్ స్వాధీనం చేసుకున్న క్రింద వివరించిన స్థిరాస్తిని 15-10-2025న "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితో ఉందో అది" ప్రాతిపదికన విక్రయించడం జరుగుతుంది.

రిజర్వ్ ధర రూ. 24,87,900/- మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ. 2,48,790/- రుణగ్రహీత: శ్రీ వల్లాల ప్రదీప్ కుమార్ తండ్రి వల్లాల సీతారాములు మర్రిముచ్చాల్ గ్రామం, చేర్యాల మండలం, చేర్యాల-506355, సిద్దిపేట్, సహ-రుణగ్రహీత: శ్రీమతి వల్లాల మంజుల మర్రిముచ్చాల్ గ్రామం, చేర్యాల మండలం, చేర్యాల-506355, సిద్దిపేట్.

ఆస్తి వివరాలు:- జిల్లా రిజిస్ట్రార్ మెదక్, రిజిస్ట్రేషన్ సిద్దిపేట్ జిల్లా, సబ్-రిజిస్ట్రార్ చేర్యాల, రెవెన్యూ జిల్లా సిద్దిపేట్, సిద్దిపేట జిల్లా, సంగారెడ్డి హెడ్‌క్వార్టర్స్, కొమురవెల్లి మండలం, మర్రిముచ్చాల గ్రామంలోని సర్వే నం. 287/A, 287/C మరియు 287/D/1లోని 219.05 చ.మీటర్లకు సమానమైన 262.0 చ.గజాల విస్తీర్ణంలోని బహిరంగ స్థలం, ఆస్తి సరిహద్దులు- ఉత్తరం: పుల్ల నర్సయ్య బహిరంగ స్థలం, దక్షిణం: నక్కల పద్మావతి బిల్డింగ్, తూర్పు: G.P. రోడ్, పడమర: వంగ రాంరెడ్డి ఇల్లు.

సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్‌లు: తెలియదు

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ అంటే www.unionbankofindia.co.in మరియు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ అంటే https://baanknet.comలో అందించిన లింక్‌ను చూడండి.

తేది: 17.09.2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: చేర్యాల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చట్టబద్ధమైన ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1) ప్రకారం చట్టపరమైన 30/15 రోజుల విక్రయ నోటీసు

దీనిని పైన పేర్కొన్న తేదీన ఇ-వేలం అమ్మకాన్ని నిర్వహించడం గురించి పేర్కొన్న రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారునికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 యొక్క 8(6)/నియమం 9(1) నోటీసుగా కూడా పరిగణించవచ్చు.

UK COLLEGE OF EDUCATION
Godumakunta (V), Keesara (M), Medchal-Malkajgiri Dist – 501301, Telangana. Ph # 9848281613
B.Ed SPOT ADMISSION
Students with Degree, B.E/B.Tech & Ed-CET 2025 qualified can attend for spot admission with all original certificates on 30-09-2025 at 10 AM in our college premises. The following is the list of Non-reported candidates, whose admission will be treated as cancelled if they fail to report on or before 29-09-2025 by 4PM.

| S. NO. | RANK | HTNO | NAME | METHODOLOGY | CATEGORY | DETAILS OF ALLOTMENT |
|---|---|---|---|---|---|---|
| 1 | 6881 | 2515505001 | NAREDLA SRIVIDYA | BIOLOGICAL SCIENCE | BC-D | REG_BCD_UNR_FEMALE |
| 2 | 9551 | 2525403019 | MADAVI TARUN | BIOLOGICAL SCIENCE | ST | REG_OPEN_OU_GEN |
| 3 | 9770 | 2524111887 | AFREEN | BIOLOGICAL SCIENCE | BC-E | REG_BCE_OU_GEN |
| 4 | 11676 | 2515508288 | CHILUVERU HARIKA | BIOLOGICAL SCIENCE | SC Group - 2 | REG_SC2_OU_FEMALE |
| 5 | 23277 | 2514310035 | CHIMMANI MADHAVI | BIOLOGICAL SCIENCE | BC-B | REG_BCB_OU_GEN |
| 6 | 25612 | 2525403079 | RATHLA SUMALATHA | BIOLOGICAL SCIENCE | ST | REG_ST_OU_FEMALE |
| 7 | 24006 | 2524109247 | BOGA LAVANYA | ENGLISH | BC-B | REG_OPEN_OU_FEMALE |
| 8 | 5480 | 2514407048 | BADDIPADIGE PRANAYA | MATHEMATICS | OC | REG_OPEN_UNR_FEMALE |
| 9 | 10243 | 2514302177 | JANGALA VIJAYANIRMALA | MATHEMATICS | BC-D | REG_OPEN_OU_GEN |
| 10 | 12888 | 2525508328 | BOGA BHAVANI | MATHEMATICS | BC-B | REG_BCB_OU_FEMALE |
| 11 | 15404 | 2524303218 | NADEM RAKESH | MATHEMATICS | BC-D | REG_BCD_OU_GEN |
| 12 | 16368 | 2524703019 | BUTTI MOUNIKA | MATHEMATICS | BC-D | REG_BCE_OU_GEN |
| 13 | 16446 | 2515002181 | KANNE ANJALI | MATHEMATICS | BC-A | REG_BCA_OU_GEN |
| 14 | 21284 | 2524306145 | VAVILALA SHAILAJA | MATHEMATICS | SC Group - 3 | REG_SC2_OU_GEN |
| 15 | 26692 | 2514402122 | BANGARU SATHWIKA | MATHEMATICS | SC Group - 2 | REG_ST_OU_FEMALE |
| 16 | 27567 | 2514202092 | JADAV BALAJI | MATHEMATICS | ST | REG_ST_UNR_GEN |
| 17 | 1532 | 2524113487 | KUMPATI PRINCY SHIMEA | PHYSICAL SCIENCE | SC Group - 3 | REG_SC2_OU_GEN |
| 18 | 8761 | 2514107018 | A DEEPIKA | PHYSICAL SCIENCE | SC Group - 3 | REG_ST_OU_FEMALE |
| 19 | 14489 | 2514109020 | PATEL ABHILASHRAO | PHYSICAL SCIENCE | BC-D | REG_BCD_OU_GEN |
| 20 | 16383 | 2524309046 | PATLOLLA BHANU SRI | PHYSICAL SCIENCE | BC-D | REG_BCE_OU_GEN |
| 21 | 25540 | 2515402033 | SRIPADA PRASANNA | PHYSICAL SCIENCE | BC-B | REG_BCB_OU_GEN |
| 22 | 10549 | 2524107538 | SATHELLI PUSHPA | SOCIAL STUDIES | BC-B | REG_BCB_OU_GEN |
| 23 | 13466 | 2524110066 | CERIGIRI KIRTHI PRIYA | SOCIAL STUDIES | BC-D | REG_BCD_OU_GEN |
| 24 | 13689 | 2524110154 | BUDDA MONU | SOCIAL STUDIES | SC Group - 3 | REG_SC3_OU_FEMALE |
| 25 | 16919 | 2514314107 | PANDIKONDA SATYANARAYANA | SOCIAL STUDIES | BC-D | REG_BCC_UNR_GEN |
| 26 | 17471 | 2524705168 | POTHUMARTHY MOUNIKA | SOCIAL STUDIES | BC-D | REG_BCC_OU_GEN |
| 27 | 19215 | 2524112074 | BONAGIRI NISHITHA | SOCIAL STUDIES | SC Group - 2 | REG_SC2_UNR_FEMALE |
| 28 | 21301 | 2514308896 | FARHA SULTANA | SOCIAL STUDIES | BC-E | REG_BCE_OU_GEN |
| 29 | 26164 | 2525508316 | CHEELAM VASAVI | SOCIAL STUDIES | SC Group - 3 | REG_SC3_OU_GEN |
| 30 | 26341 | 2514304080 | TIRUNAHARI NEESHMA | SOCIAL STUDIES | BC-A | REG_BCA_OU_GEN |
| 31 | 26405 | 2514107209 | DUVAKA SHIREESHA | SOCIAL STUDIES | BC-A | REG_BCB_OU_GEN |

FEW MANAGEMENT SEATS ARE AVAILABLE
Contact: 9849099035, 9848281613, 9177900907

తెలంగాణ గ్రామీణ బ్యాంకు
TGB
ప్రాంతీయ కార్యాలయం : హైదరాబాద్-1, 9-27/1, 1వ అంతస్తు, లలితానగర్, దిల్ సుఖ్‌నగర్, హైదరాబాద్-60, ఫోన్ : 9491041962

లీజు మీద ఆవరణ కావలెను

హైదరాబాద్‌లో శాఖ కొరకు దాదాపు 1500-1800 చ॥గ॥ అద్దెకు ఇవ్వదగిన విస్తీర్ణం గల ఆవరణను బ్యాంకు దీర్ఘకాలిక లీజుకు తీసుకోవాలని హైదరాబాద్‌లో ఈ క్రింద పేర్కొన్న ఏరియాలలో యోచిస్తున్నది.

హాయత్‌నగర్

ఆఫర్ టు బిడ్ సిస్టమ్స్ అనగా సింగల్ కవర్‌లో టెక్నికల్ బిడ్ మరియు ప్రైస్ బిడ్ అని ఉమ్మడిగా, రీజనల్ మేనేజర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-1కు దాఖలు చేయవలెను. దాఖలుకు చివరి తేది: 09-10-2025. మరిన్ని వివరాలకు బ్యాంకు వెబ్‌సైట్: www.tgbhyd.in

ప్రదేశం : హైదరాబాద్ సం/- రీజనల్ మేనేజర్
తేది: 25-09-2025 ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్-1

इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD
BANKING THAT'S # TWICE AS GOOD
న్యూ నల్లకుంట బ్రాంచ్
శివం రోడ్ న్యూ నల్లకుంట
నల్లకుంట, హైదరాబాద్

అనుబంధం-IV
{రూల్ -8(1)} స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)

దిగువ సంతకందారు ఇండియన్ బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13 (12) ప్రకారం రూల్ 8 మరియు 9తో చదవబడిన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 అనుసరించి రుణగ్రహీత దరఖాస్తుదారు: M/s 1. హనుమంతరావు, ప్రొపై. శ్రీ పి హనుమంత రావు, 2-2-1133/4/ఎ & బి, ఫ్లాట్ నం. 303 రత్నదీప్ రెసిడెన్సీ, న్యూ నల్లకుంట, హైదరాబాద్. 2. శ్రీ పి హనుమంతరావు తండ్రి శ్రీ పి విట్టల్ రావు, 2-2-1133/4/ఎ & బి, ఫ్లాట్ నం. 303, రత్నదీప్ రెసిడెన్సీ, న్యూ నల్లకుంట, హైదరాబాద్. 3. శ్రీమతి పి హేమలత (గ్యారంటర్), భర్త శ్రీ పి హనుమంత రావు, ఫ్లాట్ నం. 303 రత్నదీప్ రెసిడెన్సీ, న్యూ నల్లకుంట, హైదరాబాద్. శ్రీ పి హనుమంతరావు & శ్రీమతి పి హేమలత వారి నుండి న్యూ నల్లకుంట బ్రాంచ్ వారికి బకాయి ఉన్న రూ. 36,67,350 (రూపాయలు ముప్పై ఆరు లక్షల అరవై ఏడు వేల మూడు వందల యాభై) 04.04.2025 నాటికి మున్ముందు వడ్డీతో మరియు 05.04.2025 నుండి ఖర్చులు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాల్సిందిగా 04.04.2025 న డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 (4) కింద అతనికి / ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని 19 సెప్టెంబర్ 2025న స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు రూ. 39,18,158/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల ఒక వంద యాభై ఎనిమిది) తేదీ 19.09.2025 నాటికి మరియు మున్ముందు వడ్డీకి ఇండియన్ బ్యాంక్ ఛార్జీకి లోబడి ఉంటుంది.

"సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 (8)లోని నిబంధనలు మరియు సెక్యూరిటీలపై మీ విమోచన హక్కులతో వ్యవహరించే దాని కింద రూపొందించబడిన నిబంధనలను మేము దృష్టికి తీసుకురావడం జరిగింది.

స్థిరాస్తి వివరణ

తెలంగాణాలోని హైదరాబాద్, న్యూ నల్లకుంటలో "రత్నదీప్ రెసిడెన్సీ" కాంప్లెక్స్ మూడో అంతస్తులోని ఫ్లాట్ నంబర్ 303 బిల్టప్ ఏరియా 1213 చదరపు అడుగుల విస్తీర్ణంలో (బాల్కనీలు మరియు కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా) 741.50 చదరపు గజాల స్థలంలోని 80.00 చదరపు అడుగుల విస్తీర్ణంలో 46.00 చదరపు గజాల విభజింపబడని భూమి వాటాతో ఉన్న మున్సిపల్ నంబర్లు 2-2-1133/4/A & B యొక్క యావత్తు మరియు ఉత్తరం: ఓపెన్ టు స్కై & లిఫ్ట్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్ & మెట్లు.

తేది: 19/09/2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ ఇండియన్ బ్యాంక్

ICICI Home Finance
కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా
బ్రాంచ్ ఆఫీస్: 3వ అంతస్తు, 3-903/10, నాగార్జున నగర్ కాలనీ యెల్లా రెడ్డి గూడ, అమీర్‌పేట్, పంజాప్ట, హైదరాబాద్, తెలంగాణ -500073, బ్రాంచ్ ఆఫీస్: 54-20-1B, యూనిట్ నం. 4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ రెవెన్యూ రెవెన్యూ వార్డ్ నం.2 విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007, బ్రాంచ్ ఆఫీస్: D: No. 16-11-20/6/6/1/1, 1వ అంతస్తు, ఎదురుగా. టీవీ టవర్, మలక్‌పేట, ముసారాంబాగ్ మెట్రో స్టేషన్ దగ్గర, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ- 500036., బ్రాంచ్ ఆఫీస్: ICICI HFC, డాక్టర్ ఎన్. వి. రమేష్ కాంప్లెక్స్, 13-1, 54, మెయిన్ రోడ్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్- 533001 బ్రాంచ్ ఆఫీస్: నార్త్ సైడ్, 1వ అంతస్తు, ప్లాట్ నం. ఎ36, 2వ బ్లాక్, 76-1-4, లలిత భాస్కర్ ఎంటర్‌ప్రైజెస్, గాంధీపురం-II, రాజమహేంద్రవరం, AP- 533103, బ్రాంచ్ ఆఫీస్: 2వ అంతస్తులో పార్ట్ A, MIG, ధర్మారెడ్డి కాలనీ, JNTU ఎదురుగా, KPHB, హైదరాబాద్ -500072, బ్రాంచ్ ఆఫీస్: షాప్. నం. 8 & 9, 1వ అంతస్తు, ICICI బ్యాంక్ లిమిటెడ్ పక్కన, పార్క్ రోడ్, కర్నూల్- 518001

[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల విక్రయానికి నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితో ఉందో అది" అనే వాటిపై

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | చల్లా కె ఎస్ ఎన్ ఎం శంకర్ (రుణగ్రహీత) వై ఎస్ ఎల్ సరోజ (సహ-రుణగ్రహీత) లాన్ నం. LHMUM00001275713 | ఫ్లాట్ నెం 504 4వ అంతస్తు సంతానంద రెసిడెన్సీ S No 272 2 D No. 2 17 23 రాణి సుభద్రయ్యమ్మపేట వీరవరం గ్రామం తుని మున్సిపల్ ఏరియా తుని పిన్- 533406 | రూ.31,95, 190.00/- సెప్టెంబర్ 12, 2025 | రూ. 9,00,000/- రూ.90,000/- | అక్టోబర్ 18, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 25 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 24, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 2. | పుటుకూరి పార్థ సారథి (రుణగ్రహీత) పుటుకూరి లక్ష్మీ కుమారి, (సహ-రుణగ్రహీత) పవన్ కుమార్ పుటుకూరి (సహ-రుణగ్రహీత) లాన్ నెం. LHVJW00001515456 & LHVJW00001515808 | Rcc & Acc రూఫ్డ్ హౌస్ డోర్ నెం.2-363, R.S.నెం.7, అసెస్‌మెంట్ నెం: 393, రుద్రవరం, శివారు, రుద్రవరం గ్రామ పంచాయతీ, మచిలీపట్నం మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్- 521330, ఆంధ్రప్రదేశ్ | రూ.15,32, 439.50/- సెప్టెంబర్ 16, 2025 | రూ. 29,97,000/- రూ. 2,99,700/- | అక్టోబర్ 18, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 25, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 24, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |
| 3. | కుండ్ల హరిబాబు (రుణగ్రహీత) ఎం ఎన్ వరపమ్మ (సహ-రుణగ్రహీత) లాన్ నం. LHGTR00001504434 & LHGTR00001504436 | Ngo's కాలనీ, 1వ లేన్ వెంకటేశ్వర నగర్ రోడ్, పవర్ ఆఫీస్ దగ్గర కర్నూలు రోడ్, ప్రకాశం జిల్లా, ఒంగోలు ఆంధ్రప్రదేశ్- 523002. వద్ద డోర్ నెం. 5-66, ఫ్లాట్ నెం.-T2 3వ అంతస్తు, గెలాక్సీ ఎలైట్ అపార్ట్‌మెంట్, S.No. 167, Asmt No. 1035022741 యొక్క యావత్తు. | రూ.27,19, 217.50/- సెప్టెంబర్ 16, 2025 | రూ. 45,36,000/- రూ.4,53,600/- | అక్టోబర్ 18, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 25, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 24, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 4. | బొర్రా వెంకట అనంత లక్ష్మి (రుణగ్రహీత) బొర్రా ఈశ్వర్ కుమార్ యాదవ్, (సహ-రుణగ్రహీత) లాన్ నం. LHRJY00001513902 & LHRJY00001514340 | గొరగనముడి గ్రామ పాలకోడేరు మండలం, భీమవరం మునిసిపాలిటీ, పశ్చిమ గోదావరి ఆంధ్రప్రదేశ్- 534123 వద్ద డి. నెం. 3-123/6A, ఫ్లాట్ నెం. 202, Asmt. నెం. 526, హెచ్‌ఎస్‌సి నెం. 000723 డబుల్ బెడ్ రూమ్ యొక్క ఆల్ దట్ పార్ట్ మరియు పార్శిల్, శ్రీ సాయి రెసిడెన్సీలో 484 చదరపు గజాల విస్తీర్ణం, గొర్గముడి GP DT. 9-9-2016, ప్రా. నెం. 13/2016 ఆమోదించబడిన ప్లాన్ ప్రొసీడ్ నంబర్ Bps2019.Wes/Pal/Gor/37967 ఆమోదించబడిన ప్లాన్‌గా స్టిల్ట్ + G + 3 పై అంతస్తులు యొక్క యావత్తు. | రూ.30,72, 081.00/- సెప్టెంబర్ 16, 2025 | రూ. 33,47,100/- రూ. 3,34,710/- | అక్టోబర్ 18, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 25, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 24, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 5. | అంబటి విజయ కుమారి (రుణగ్రహీత) అంబటి యాదమ్మ (సహ-రుణగ్రహీత) లాన్ నెం. LHKKY00001484666 | CO6 టవర్‌లోని ఫ్లాట్ నెం 812, 8వ అంతస్తు C బ్లాక్ సద్భావన టౌన్‌షిప్ రాజీవ్ స్వగృహ హౌసింగ్ పోచారం సికింద్రాబాద్- 500088 తెలంగాణ. | రూ.18,43, 727.00/- సెప్టెంబర్ 17, 2025 | రూ. 18,49,230/- రూ. 1,84,923/- | అక్టోబర్ 03, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 10, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 09, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 6. | మంచర్ల ప్రశాంత్ రెడ్డి (రుణగ్రహీత) మంచర్ల కృష్ణవేణి (సహ రుణగ్రహీత) లాన్ నెం. LHHDA00001520730 | బహదూర్‌పల్లి గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం హైదరాబాద్ తెలంగాణ- 500043 వద్ద ఎస్.నం. 129, శివ సాయి రెసిడెన్సీ యొక్క మూడవ అంతస్తులో ప్లాట్ నెం. 3/ పార్ట్, 4 & 5లో రెసిడెన్షియల్ ఫ్లాట్ 301, యొక్క యావత్తు. | రూ.14,79, 856.00/- సెప్టెంబర్ 17, 2025 | రూ. 20,89,800/- రూ. 2,08,980/- | అక్టోబర్ 03, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 10, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 09, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 7. | జమీల్ (రుణగ్రహీత) ఖాజా బేగం (సహ-రుణగ్రహీత) Lan No. LHKNO00001461194 & LHKNO00001461235 | ప్లాట్ నెం. -82, సర్వే నం. 679 బండమీది పల్లి GP మహబూబ్ నగర్ గ్రామం మరియు మండలం మహబూబ్ నగర్ తెలంగాణ- 509001 | రూ.17,43, 751.00/- సెప్టెంబర్ 17, 2025 | రూ. 44,99,388/- రూ. 4,49,939/- | అక్టోబర్ 03, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 10, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 09, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 8. | మహ్మద్ ఆసిఫ్ అలీ (రుణగ్రహీత)అమీసా బేగం (సహ రుణగ్రహీత) లాన్ నంబర్. CHSEC00001503558 | ఇందిరా నగర్, నాచారం గ్రామం, జిహెచ్‌ఎంసి కాప్రా సర్కిల్, ఉప్పల్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద మొత్తం భూమిలో 18 చదరపు గజాలు లేదా 15.04 చదరపు మీటర్లు, 300 చదరపు గజాలు లేదా 250.8 చదరపు మీటర్లు, ప్లాట్ నంబర్ 93 & 94లో S.No. 144,166,167,170,171,173 & 175 బ్లాక్ నెం. 7 కింద కనక శాంతి రెసిడెన్సీ గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నంబర్ G-2 యొక్క, D.No. 4-7-9/93 & 94/G-2 (Ptin No. 1010423482) కలిగి ఉంది. 800 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, ఉమ్మడి ప్రాంతంతో సహా, విభజించబడని భూమి వాటాతో సహా ఉత్తరం- ప్లాట్ నెం. 92. దక్షిణం- ప్లాట్ నెం. 93 & 94 భాగాలు, తూర్పు- ప్లాట్ నెం. 55 & 54. పశ్చిమం- 250 వెడల్పు గల రోడ్డు. మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. జి-2 సరిహద్దులు: ఉత్తరం- కారిడార్. దక్షిణం- ఓపెన్ టు స్కై తూర్పు- ఓపెన్ టు స్కై పడమర- ఫ్లాట్ నెం.-జి3. | రూ.25,16, 853.82/- సెప్టెంబర్ 17, 2025 | రూ. 21,38,400/- రూ. 2,13,840/- | అక్టోబర్ 03, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 10, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 09, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 9. | పోతిపోగు ఇజ్రాయిల్ (రుణగ్రహీత) పోతిపోగు నాగమ్మ(సహ-రుణగ్రహీత) లాన్ నెం. LHDSK00001528195 & LHDSK00001528196 | సలీమ్ నగర్ కాలనీ మూసారంబాగ్ తీగలగూడ మూసారంబాగ్ హైదరాబాద్ తెలంగాణ- 500036 వద్ద ఫ్లాట్ నెం. 303, GHMC నెం. 16-11-20/13/2/303 బహేటి రెసిడెన్సీ యొక్క మూడవ అంతస్తులో -సర్వే నెం. 1 మునిసిపల్ నెం. 16-11-20/13/2 ఉన్న ప్రాంగణంలో ఫ్లాట్ నెం. 10 యొక్క యావత్తు. | రూ.33,59, 652.22/- సెప్టెంబర్ 17, 2025 | రూ. 38,47,500/- రూ. 3,84,750/- | అక్టోబర్ 03, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 10, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 09, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు అక్టోబర్ 24, 2025, అక్టోబర్ 09, 2025సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో అక్టోబర్ 24, 2025, అక్టోబర్ 09, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ)ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో అక్టోబర్ 24, 2025, అక్టోబర్ 09, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.
తేదీ : సెప్టెంబర్ 25, 2025
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106

## మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీని తిప్పికొట్టాలి

వలిగొండ/ సెప్టెంబర్ 24 (సాక్ష్యం):
మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీని తిప్పికొట్టాలని సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రమేష్ అన్నారు. బుధవారం స్థానిక శివసాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సిపిఎం మండల స్థాయి శిక్షణా తరగతులలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్టీ మత




రాజకీయాలు చేస్తూ ప్రజలలో అనైక్యత సృష్టిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగంలో మత స్వేచ్ఛ ప్రతి పౌరునికి ఉందని, కానీ దాన్ని రాజకీయాలకు వాడుకోకూడదని చెప్తున్నప్పటికీ దేశానికి పాలకులుగా ఉన్న బిజెపి మతం పేరుతో దేశంలో ప్రజల మధ్యన ఉద్రిక్తతలు సృష్టిస్తుందని అన్నారు. మతం వేరని రాజకీయాలు వేరని దృష్టిని మర్చిపోయి పాలకులుగా ఉన్న వారే మతాన్ని రాజకీయాలకు ముడి పెట్టడం దుర్మార్గమని అన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బిజెపి విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు, కవిడే సురేష్, సిర్పంగి స్వామి, మద్దెల రాజయ్య, గణపతి రెడ్డి,ఈర్లపల్లి ముత్యాలు, మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్,వాకిటి వెంకట్ రెడ్డి, కందడి సత్తిరెడ్డి, గాజుల ఆంజనేయులు కల్కూరి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా దేవి శరన్ నవరాతోత్సవాల సందర్భంగా అన్నదానం

వలిగొండ/ సెప్టెంబర్ 24 (సాక్ష్యం):



మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ దుర్గా దేవి మాత అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ ఆకుల లలిత మల్లేశం దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలోని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారిని సేవించి గ్రామంలోని ప్రజలకు అన్నదానం నిర్వహించడం వారి పూర్వజన్మ సుకృతం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టార్ యూత్ అధ్యక్షులు బంధారపు మురళి, ఉపాధ్యక్షులు నోముల నవీన్, పులిపలుపుల కుమార్, యూత్ సభ్యులు ఏర్పుల నరేష్, బత్తుల శివకుమార్, చంద్రగిరి సతీష్ ,చాగంటి మత్స్యగిరి, కొండ శేఖర్, దంతూరి మల్లేష్, భక్తులు భక్తులు పులిపలుపుల రాములు, ఆకుల మల్లేశం, ఏర్పుల వెంకటేశం, గణబోయిన నరసింహా, దంతూరి రాజు, ఇంజమూరి రాంనర్సయ్య, కోయకూర రామ్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో అన్నదానం

కోదాడ సెప్టెంబర్ 24 ( సాక్ష్యం)
కోదాడ వాసవి క్లబ్స్ అద్వర్యం లో ,దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో



భాగంగా మూడవ రోజు అయినా బుధవారం రోజు స్థానిక కోదండ రామాలయం లో అమ్మవారి అలంకరణకు 3,116/ అన్నప్రసాద వితరణకు 37,000/ దాతల సహకారం తో ఉత్సవ కమిటీ బాధ్యులు పైడిమర్రి నారాయణ రావు కు రామాలయం లో వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, వాసవి క్లబ్స్ ఐఈసి అధికారి వంగవీటి వెంకట గురుమూర్తి అందజేశారు.700 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంనకు సహకరించిన వాసవి క్లబ్ ,వాసవి సీనియర్ సిటిజన్స్ క్లబ్ ,వాసవి యూత్ క్లబ్ కోదాడలకు,దాతలకు క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, సెక్రటరీ పత్తి నరేందర్ కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐపిసి జగిని ప్రసాద్,ఆర్ సి బెలిదే భరత్, జడ్ సి వంగవీటి నాగరాజు, డి ఐ జిల్లా లక్ష్మీ నరసయ్య, డిపిఓ లు బండారు శ్రీనివాసరావు, ఇమ్మడి సతీష్ బాబు, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు యాదా కిరణ్, సెక్రటరీ అఖిల్ సాయి,వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు చుందూరు నాగమల్లేశ్వరరావు చిత్తలూరి భాస్కరరావు, రంగా కోటేశ్వరరావు,గౌరవ సలహాదారులు గరిడేపల్లి లక్ష్మణరావు, పలువురు వాసవి క్లబ్ సభ్యులు,ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ. 29.21 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి చేయబడుతున్న హఫీజ్‌పేట రైల్వే స్టేషన్

## పనులు శరవేగంతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 24 (సాక్ష్యం):
ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దార్శనికతతో, భారతీయ రైల్వేలు రైల్వే స్టేషన్లను భారీ స్థాయిలో పునారభివృద్ధి చేయడం ద్వారా ఒక పెద్ద పరివర్తనను చేపడుతున్నాయి. "అమృత్ భారత్ స్టేషన్ పథకం"



(ఏ.బి.ఎస్.ఎస్.)కింద, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్లను రూ. 2,750 కోట్ల అంచనా వ్యయంతో పునరాభివృద్ధి చేస్తున్నారు. ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి ఇవి ఉపయోగపడతాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు, ఫిబ్రవరిలో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేసినప్పుడు ఈ మిషన్‌కు గొప్ప విశిష్టత లభించింది.ఈ జాబితాలో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ, లింగంపల్లి రైల్వే స్టేషన్ల ప్రధాన పునారభివృద్ధి కూడా ఉంది, వీటి కోసం ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున పనులు చేపట్టబడ్డాయి. రైలు ప్రయాణ నాణ్యతను తదుపరి స్థాయికి తీసుకువెళ్లడానికి భారతీయ రైల్వేలు "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ఏ.బి.ఎస్.ఎస్) ఆనే చొరవను చేపట్టింది. ఇది రైల్వే స్టేషన్లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. మాస్టర్ ప్లాన్ ప్రకారం ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణముగా వివిధ కీలక అంశాల అభివృద్ధి పై ఆధారపడింది.




హఫీజ్‌పేట అమృత్ రైల్వే స్టేషన్ ౹ అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణ వ్యాప్తంగా పునరాభివృద్ధి చేయబడుతున్న 40 రైల్వే స్టేషన్లలో హఫీజ్‌పేట రైల్వే స్టేషన్ ఒకటి. ౹ హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగర ప్రాంతంలోని ముఖ్యమైన సబర్బన్ రైల్వే స్టేషన్లలో ఒకటిగానున్న ఈ స్టేషన్ సబర్బన్ గ్రేడ్ -3 (ఎస్.జి-3) గా వర్గీకరించబడింది. ౹ ప్రస్తుతం, ఈ స్టేషన్ ప్రధానంగా సబర్బన్ ప్రయాణీకులు మరియు స్వల్ప దూర రైళ్ల ప్రయాణీకుల అవసరాలను తీరుస్తోంది. స్టేషన్‌కు సగటున రోజుకు 9,000 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ౹ ఈ స్టేషన్లో దాదాపు 60 ఎం.ఎం.టి.ఎస్ రైళ్లు మరియు 8 ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగుతాయి. ౹ హైదరాబాద్ నగరంలోని పశ్చిమ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి మరియు హఫీజ్‌పేట స్టేషన్ పశ్చిమాన ఐటీ కంపెనీలకు దగ్గరగా ఉండటంతో, ఈ స్టేషన్ రోజురోజుకూ దాని ప్రాముఖ్యతను పెంచుకుంటోంది. ౹ హఫీజ్‌పేట స్టేషన్ పునరాభివృద్ధికి అంచనా వ్యయం రూ.29.21 కోట్లు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన సౌకర్యాలు ౹ ప్రస్తుత స్టేషన్ భవనానికి మెరుగుదలలు. ౹ స్టేషన్ ఆవరణ ప్రాంత అభివృద్ధి ౹ 2 లిఫ్టులు మరియు 2 ఎస్కలేటర్ల తో పాటు 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ౹ ప్లాట్‌ఫామ్ పై కప్పు అదనంగా ఏర్పాటు ౹ ప్లాట్‌ఫామ్ ఉపరితలాన్ని మెరుగుపరచడం ౹ వెయిటింగ్ హాల్ పునరుద్ధరణ ౹ టాయిలెట్ బ్లాక్స్ పునరాభివృద్ధి పనుల ప్రస్తుత స్థితి ప్లాట్‌ఫామ్ పై కప్పు, సర్క్యులేటింగ్ ఏరియా మరియు స్టేషన్ భవనం యొక్క నిర్మాణ పనులు పూర్తయ్యాయి.చివరి దశలో వెయిటింగ్ హాల్ పునరుద్ధరణతో పాటు స్టేషన్ భవనానికి మెరుగుదలలు.ప్లాట్‌ఫామ్ ఉపరితలం మెరుగుదల, లిఫ్టులు మరియు ఎస్కలేటర్‌లతో పాటు 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం వేగంగా అభివృద్ధి చెందుతోంది.సూచిక బోర్డులు, టాయిలెట్ బ్లాక్‌లు, ముఖభాగం లైటింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి. పనులు వేగంగా జరుగుతున్నాయి. ఒకటి లేదా రెండు నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉంది.

## వార్షిక తనిఖీలలో భాగంగా నారాయణఖేడ్ పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

నారాయణఖేడ్
సెప్టెంబర్ 24( సాక్ష్యం న్యూస్ )
రిపోర్టర్ షేక్ ఫయాజ్ వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు తేది: 24-09-



2025 నాడు నారాయణఖేడ్ పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పి శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ , నారాయణఖేడ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.. అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది కిట్ ఆర్టికల్స్, సీజ్ చేసిన క్రైమ్ వెహికిల్స్ ను తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డ్ లను తనిఖీ చేస్తూ, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేస్తూ భాదితులకు అండగా నిలవాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్ లో సందేహాలుంటే.. ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు. నేరాలు జరిగిన ప్రాంతాలను స్టేషన్ పార్ట్-%××% మ్యాప్ లో నమోదు చేయాలని, ఆస్థి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను "క్రైమ్ హాట్ స్పాట్స్" గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని అన్నారు. స్టేషన్ పరిదిలో గల కేడి, సస్పెక్ట్, రౌడి షీటర్ లను చెక్ చేస్తూ వారి కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, వాహనాల వేగం అదుపునకు ర్యాంబుల్ స్ట్రిప్స్, ఇసుక డ్రమ్ములు, సూచిక బోర్డు లను ఏర్పాటు చేయాలని అన్నారు. సైబర్ నేరాల అదుపునకు విద్యాసంస్థలలో, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. డైల్ -100 కాల్స్ కు బ్ల్యూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది త్వరితగతిన స్పందించి, నేరాస్థలానికి చేరుకోవాలని, త్వరగా ఘటన స్థలానికి చేరుకోవడం వలన నేరం తీవ్రతను తగ్గించడానికి అవకాశం





ఉంటుందని అన్నారు. నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ఏర్పాటు కృషి చేయాలన్నారు. స్టేషన్ రికార్డుల మెయింటనెన్స్, సిబ్బంది పని తీరు బాగుందని, ఎస్.హెచ్.ఓ విద్యాచరణ్ రెడ్డి, సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీ లలో ఎస్పి గారి వెంబడి నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సిసి విజయ్ పవార్ లు ఉన్నారు.

## మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో వెలగని లైట్లు

### వెంటనే అధికారులు స్పందించాలి : బాణాల రాజన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24 (సాక్ష్యం న్యూస్):
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో వరంగల్ -ఖమ్మం రోడ్డు అయ్యప్ప టెంపుల్ నుంచి కార్గిల్ సెంటర్ వరకు రోడ్లు గుంతల మయమై రాత్రి రెండు బైకులు గుంతలో పడి నలుగురికి దెబ్బలు తగిలాయి వెహికల్స్ గొంతులో పడి కమాన్ పట్టాలు విరిగి పక్కన నిలిచిపోయా యి అయ్యప్ప టెంపుల్ నుండి రోడ్డు వెడల్పు



చేయకుండానే రోడ్డు మధ్యలో డివైడర్ కట్టి మధ్య లో స్తంభాలు వేసి లైట్లు మర్చిపోయారు మున్సిపాలిటీ కమిషనర్ వెంటనే వాటిని స్పందించి సెంటర్ లైట్లు వేయాలి మున్సిపాలిటీ అధికారులు కూడా తూతుమంత్రంగానే చూస్తూ పోతున్నారు మెయిన్ రోడ్డు మీద సైడ్ కాలువ లేక నీళ్లు రోడ్లమీదనే నిలిచి ఉండటం వల్ల రోడ్లుడ్యామేజ్ అవుతున్నాయి రాజన్న అన్నారు మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించాలని కోరారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ టౌన్ సెక్రటరీ దొంతు సోమన్న మండల నాయకులు తాటికొండ అనంత చారి కటకం శ్రీనివాస్, నాందార రమేష్,ఎండి గౌసుద్దీన్, యాదగిరి, ఎల్లయ్య సింగు, చంద్రకళ, మంతెన సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ

### ఘనంగా బతుకమ్మ పండుగ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి
సెప్టెంబర్ 24 (సాక్ష్యం న్యూస్):
సాంస్కృతి, సాంప్రదాయాలకు



ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని, జిల్లాలో ఘనంగా బతుకమ్మ పండుగ నిర్వహించడం కోసం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు, బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లాలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 21 నుండి 30 వరకు తెలంగాణ ఆడపడుచుల పండగ బతుకమ్మ వేడుకలు అధికారికంగా నిర్వహించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని జిల్లాలలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే ఉమ్మడి వరంగల్ జిల్లా, మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా బతుకమ్మ ఏర్పాట్లు చేయాలని, బతుకమ్మ ఆడే ప్రదేశాలు చెరువులు కుంటలు దేవాలయాలు తదితర ప్రదేశాలలో ప్రభుత్వం సూచించిన ప్రకారం విద్యుత్ కాంతులతో సకల ఏర్పాట్లను చేయాలని సంబంధిత మున్సిపల్, పంచాయతీరాజ్, అన్ని విభాగాల సిబ్బందిని ఆయన ఆదేశించారు, దుర్గామాత విగ్రహాల నిమజ్జనం కోసం సూచించిన



ప్రదేశాలలో క్రేన్స్ లైటింగ్ శానిటేషన్ రక్షణ( బందోబస్తు) ఏర్పాటు చేయాలని, మహిళలకు వేడుకలకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, స్త్రీ శిశు సంక్షేమ, మహిళా భద్రత, సఖీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, మెప్మా, స్వయం సహాయక బృందాలు, వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ తదితర విభాగాల సంక్షేమ పథకాలు అమలు ప్రదర్శన ద్వారా బతుకమ్మ ఆటలు ఘనంగా నిర్వహించాలని సంబంధిత విభాగాలను ఆయన ఆదేశించారు, వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు తదితరులకు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని, క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని, జిల్లాలోని ప్రతి ఒక్కరినీ , స్వచ్ఛంద సంస్థలను అన్ని వర్గాల వారిని ఈ వేడుకలలో భాగస్వామ్యులను చేయాలన్నారు, కలెక్టరేట్లోని అన్ని విభాగాల వారు పక్కా ప్రణాళికతో బతుకమ్మ పండుగ నిర్వహించుకోవాలని సూచించారు, జిల్లాలోని తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్యులచే ఇతర కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి తిరుపతిరావు, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా హార్టికల్చర్ అధికారి మరియన్న, డిపిఓ హరిప్రసాద్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, అని విభాగాల జిల్లా అధికారులు, సెక్షన్ పర్యవేక్షకులు రాఘవరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇలా నిద్రపోతే మొటిమలొస్తాయట!



**నిద్రలేమి ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ దెబ్బతీస్తుంది. ముఖ్యంగా చర్మంలో సీబమ్ ఉత్పత్తి పెరిగి.. మొటిమలకు కారణమవుతుంటుంది. అయితే ఇలా సరిగ్గా నిద్రపోకపోవడం వల్లే కాదు.. నిద్ర విషయంలో మనం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా మొటిమలొచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..**

నిద్రలేమి ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ దెబ్బతీస్తుంది. ముఖ్యంగా చర్మంలో సీబమ్ ఉత్పత్తి పెరిగి.. మొటిమలకు కారణమవుతుంటుంది. అయితే ఇలా సరిగ్గా నిద్రపోకపోవడం వల్లే కాదు.. నిద్ర విషయంలో మనం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా మొటిమలొచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..

### వాటిని మారుస్తున్నారా?

దిండు కవర్లను ఎప్పటికప్పుడు మార్చే విషయంలో చాలామంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. కానీ ఈ నిర్లక్ష్యమే మొటిమలు రావడానికి ప్రధాన కారణమవుతుందంటున్నారు నిపుణులు. సాధారణంగా మన చర్మం విడుదల చేసే నూనెలు, చెమట, బ్యాక్టీరియాతో పాటు మృతకణాలూ దిండు పైకి చేరతాయి. రోజూ ఈ ప్రక్రియ జరుగుతుంటుంది. ఇక ఇదే దిండును రోజుల తరబడి ఉపయోగించడం వల్ల అవి చర్మ రంధ్రాల్లోకి చేరి.. వాటిని మూసేస్తాయి. ఫలితంగా మొటిమలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే.. వారానికోసారి తప్పకుండా దిండు కవర్లను మార్చడం, దిండ్లను వాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేయడం, సిల్క్ బెడ్‌షీట్లు, దిండు కవర్లను ఉపయోగించడం.. తప్పనిసరి! అలాగే ఒకరు ఉపయోగించిన దిండ్లు మరొకరు వాడకుండా జాగ్రత్తపడడమూ ముఖ్యమే. ఫలితంగా మొటిమల సమస్యకు దూరంగా ఉండచ్చంటున్నారు నిపుణులు.

### మేకప్ తొలగించుకోకపోయినా..!

నిద్రించే సమయంలో శరీరంలో ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయులు పూర్తిగా పడిపోతాయి. తద్వారా చర్మంలో ఎక్కువ కొలాజెన్ ఉత్పత్తై.. చర్మాన్ని రిపేర్ చేస్తుంది. ఫలితంగా సౌందర్యం ఇనుమడిస్తుంది. అయితే ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావాలంటే.. నిద్రపోయే ముందు చర్మంపై ఎలాంటి మేకప్ ఉత్పత్తులు లేకుండా, క్రీమ్‌లు వాడకుండా ఉండడం మంచిదంటున్నారు నిపుణులు. కొంతమంది ఓపిక లేదనో, నిర్లక్ష్యంతోనో.. మేకప్ తొలగించకుండా లేదంటే పైపైన తొలగించుకొని నిద్రపోతారు. ఫలితంగా చర్మ రంధ్రాల్లో మేకప్ అవశేషాలు ఉండిపోయి.. మూసుకుపోతాయి. తద్వారా మొటిమలొస్తాయి. కాబట్టి ఈ సమస్య రాకుండా ఉండాలంటే.. మేకప్ పూర్తిగా తొలగించుకున్నాకే నిద్రపోవాలంటున్నారు నిపుణులు. అప్పుడే చర్మానికి రక్తప్రసరణ కూడా మెరుగై.. మేను కాంతివంతంగా మారుతుందంటున్నారు.

### జుట్టుకు దట్టంగా నూనె!

కొంతమంది ఉదయాన్నే తలస్నానం చేయచ్చన్న ఉద్దేశంతో.. రాత్రి పడుకునే ముందే జుట్టుకు నూనె పెడుతుంటారు. అయితే ఈ అలవాటు క్రమంగా మొటిమలకు దారితీస్తుందంటున్నారు నిపుణులు. అదెలాగంటే.. కుదుళ్లలోని జిడ్డుదనం పరోక్షంగా ముఖ చర్మంపై సీబమ్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇలా అవసరానికి మించి ఎక్కువ నూనెలు ఉత్పత్తవడం వల్ల ముఖంపై మొటిమలొస్తాయి. కాబట్టి పడుకునే ముందు ఈ అలవాటును మానుకోమంటున్నారు నిపుణులు. దీనికి ప్రత్యామ్నాయంగా.. తలస్నానం చేయడానికి రెండు గంటల ముందు జుట్టుకు నూనె పట్టించి.. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయడం మంచిదంటున్నారు. ఫలితంగా మొటిమల ముప్పూ తప్పుతుందంటున్నారు.

### వాతావరణమూ ముఖ్యమే!

కొంతమందికి బెడ్‌రూమ్‌లో వాతావరణం వెచ్చగా ఉంటే నిద్ర పడుతుంది.. మరికొందరు ఏ కాలమైనా ఏసీ వేసుకొని పడుకుంటారు. నిజానికి నిద్రించే సమయంలో పడకగది వాతావరణం కూడా మొటిమలకు కారణమవుతుందంటున్నారు నిపుణులు. గాల్లో తేమ ఎక్కువగా ఉండడం, గదిలో ఉష్ణోగ్రత పెరిగిపోవడం వల్ల.. చర్మం ఎక్కువ సీబమ్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఫలితంగా జిడ్డుదనం పెరిగిపోయి మొటిమలొస్తాయి. అదే చల్లటి వాతావరణం ఉంటే.. చర్మం పొడిబారిపోతుంది. ఫలితంగా చర్మాన్ని తేమగా మార్చుకోవడానికి ఎక్కువ క్రీమ్‌లు, మాయిశ్చరైజర్లు రాసుకోవాల్సి వస్తుంది. దీనివల్ల కూడా చర్మం జిడ్డుగా మారి మొటిమల సమస్య వేధిస్తుంది. కాబట్టి పడకగదిలోని వాతావరణం మరీ వేడిగా, మరీ చల్లగా లేకుండా చూసుకోవాలి. అలాగే ఏసీలు, హ్యుమిడిఫైయర్ల వినియోగం ఎంత తగ్గిస్తే అంత మంచిదంటున్నారు.నిపుణులు.వీటితో పాటు రాత్రి పడుకునే ముందు కాఫీ/టీ వంటివి తాగకపోవడం; చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు తీసుకోకపోవడం, నిపుణుల సలహా మేరకు కొన్ని రకాల నైట్ క్రీమ్‌లు వాడడం.. ఇలాంటి అలవాట్ల వల్ల కూడా మొటిమలకు దూరంగా ఉండచ్చంటున్నారు నిపుణులు.

# కారణాలు గుర్తించాలి!

అభిమన్యుని వాళ్ల అమ్మానాన్న స్కూల్ మారుస్తామనుకుంటే ససేమిరా అంటూ గొడవ పెడుతున్నాడు. అలాగే తండ్రి ఉద్యోగరీత్యా ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు అక్కడి కొత్త స్కూల్‌కి వెళ్లనంటూ పదేళ్ల రమ్య పేచీ మొదలుపెట్టింది.అభిమన్యుని వాళ్ల అమ్మానాన్న స్కూల్ మారుస్తామనుకుంటే ససేమిరా అంటూ గొడవ పెడుతున్నాడు. అలాగే తండ్రి ఉద్యోగరీత్యా ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు అక్కడి కొత్త స్కూల్‌కి వెళ్లనంటూ పదేళ్ల రమ్య పేచీ మొదలుపెట్టింది. మెరుగైన విద్య లేదా ప్రాంతాలు మారేటప్పుడు కొందరు పిల్లలు ఇలా బడి విషయంలో అయిష్టత చూపించడానికి కారణాలు అనేకం అంటున్నారు నిపుణులు.

అప్పటివరకు అలవాటైన ఉపాధ్యాయులు, వాతావరణం, స్నేహితులను వదిలి వెళ్లడమంటే పిల్లల్లో తెలియని బాధ మొదలవుతుంది. కొత్త బడి, అక్కడి వాతావరణంవంటివి ఎలా ఉంటాయో అనే సందేహం వాళ్లలో భయాన్ని కలిగిస్తుంది. దీంతో అక్కడ చేరడానికి తీవ్ర అనాసక్తి ప్రదర్శిస్తారు. వెళ్లం అంటూ మారాం చేస్తారు. ఆ తర్వాత కూడా కొత్త స్కూల్‌కి వెళ్లాల్సి వచ్చిందంటే వాళ్లలో ఒత్తిడి మొదలవుతుంది. అంతేకాదు, గతంలో స్కూల్ మారినప్పుడు తోటిపిల్లలు చేసిన ర్యాగింగ్, కొత్త టీచర్స్ పెట్టిన పరీక్షలువంటివన్నీ గుర్తొస్తాయి. ఈ ఇబ్బందులు తిరిగి ఎదురవుతాయని ఆందోళనకు లోనవుతారు. అలాగే తన పాత స్నేహితులను మిస్ చేయడం, అటువంటివాళ్లు కొత్త ప్రాంతంలో ఉండరేమో అనుకుంటూ నిరాశపడతారు. ఇవన్నీ వాళ్లను సోషల్ యాంగ్జైటీకి గురయ్యేలా చేస్తాయి. ఇది వాళ్లను చదువులో వెనకబడేలా చేయడమే కాదు, శారీరకంగా, మానసికంగా తీవ్ర అనారోగ్యానికి లోనవడానికీ కారణమవుతుంది.

### అవగాహనతో...

పిల్లలెందుకు కొత్త స్కూల్ అంటే అయిష్టత చూపిస్తున్నారని పెద్దవాళ్లు ఆలోచించాలి. వాళ్ల భావోద్వేగాలను అర్థం చేసుకోవాలి. సమస్య ఏంటో చెప్పమని పూర్తిగా వినాలి. ఆ తర్వాత కొత్త ప్రాంతానికి వెళ్లాల్సిన ఆవశ్యకతను అర్థమయ్యేలా చెప్పాలి. మెరుగైన విద్య కోసం లేదా ఉద్యోగరీత్యా ప్రాంతం మారాల్సి వస్తోందన్న విషయాన్ని వివరించాలి. అంతేకాదు, ఇష్టం లేకుండా పిల్లలను కొత్త స్కూల్‌కు బలవంతంగా తీసుకెళ్లకుండా, దానికన్నా ముందు ఆ బడిపై అవగాహన కలిగించాలి. అక్కడి వాతావరణాన్ని అలవాటు చేయడానికి ప్రయత్నించాలి. ఉపాధ్యాయులను కలిసి మాట్లాడి వాళ్ల గురించి పిల్లలకు చెప్పాలి. కొత్తప్రాంతంలోనూ మంచి స్నేహితులను సంపాదించుకోవచ్చనే ధైర్యాన్నివ్వాలి. దీంతో వాళ్లలో ఆసక్తి కలగడం మొదలవుతుంది. అలాగే పాత స్నేహితులను మరవకుండా కమ్యూనికేట్ చేయించడం మంచిది. అంతేకాదు, స్కూల్‌లో చేరిన తరువాత కూడా ఆ వాతావరణంలో పిల్లలు యిమిడిపోయారా లేదా అనేది చెక్ చేసుకుంటూ ఉంటే చాలు.



# పిల్లల పెంపకంలో.. ఏనుగుల్ని చూసి నేర్చుకోవాలట..!



ఎంతసేపూ చదువులు, మార్కులు అంటూ పిల్లలపై ఒత్తిడి తెస్తారే కానీ.. వాళ్ల భావోద్వేగాల్ని చాలామంది పేరెంట్స్ అర్థం చేసుకోరు. ఇది వారిలో ఒక రకమైన భయాన్ని, అభద్రతా భావాన్ని రేకెత్తిస్తుంది. దీనివల్ల తల్లిదండ్రులు-పిల్లలకు మధ్య కమ్యూనికేషన్ లోపించి.. తమకున్న సమస్యల్ని, ఇబ్బందుల్నీ పేరెంట్స్‌తో పంచుకోలేకపోతారు.ఎంతసేపూ చదువులు, మార్కులు అంటూ పిల్లలపై ఒత్తిడి తెస్తారే కానీ.. వాళ్ల భావోద్వేగాల్ని చాలామంది పేరెంట్స్ అర్థం చేసుకోరు. ఇది వారిలో ఒక రకమైన భయాన్ని, అభద్రతా భావాన్ని రేకెత్తిస్తుంది. దీనివల్ల తల్లిదండ్రులు-పిల్లలకు మధ్య కమ్యూనికేషన్ లోపించి.. తమకున్న సమస్యల్ని, ఇబ్బందుల్నీ పేరెంట్స్‌తో పంచుకోలేకపోతారు. ఇది పిల్లల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. కాబట్టి పిల్లల మార్కులు, ఆటల్లో పెర్ఫార్మెన్స్ ఎలా ఉన్నా.. వారికి తామున్నామన్న భరోసా కల్పించడం, ఎమోషనల్‌గా దగ్గరవడం ముఖ్యమంటున్నారు. దీన్నే 'ఎలిఫెంట్ పేరెంటింగ్' అంటారు. మరి, దీనివల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం రండి..

పిల్లల పెంపకంలో ఒక్కొక్కరిదీ ఒక్కో స్టైల్. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని అతి గారాబం చేస్తే.. మరికొందరు తమ పిల్లలే చదువులో ముందుండాలనుకుంటారు.. ఇంకొందరిని ఆటల్లో ప్రోత్సహిస్తుంటారు. అయితే వీటన్నింటి కంటే పిల్లలకు తమ తల్లిదండ్రులు ఎమోషనల్‌గా దగ్గరవడం ముఖ్యమంటున్నారు. వారి భావోద్వేగాల్ని అర్థం చేసుకొని దానికి తగ్గట్లు నడుచు కుంటే.. ఇద్దరి మధ్య అనుబంధం దృఢమవడంతో పాటు.. పిల్లలూ మంచి వ్యక్తులుగా ఎదుగుతారంటున్నారు. ఇందుకు 'ఎలిఫెంట్ పేరెంటింగ్'నే ఉదహరిస్తున్నారు.

### పిల్లలకు తోడూ-నీడగా!

ఏనుగుల్ని పరిశీలిస్తే.. అవి వాటి పిల్లల్ని ఎంతో ముద్దు చేస్తాయి. ఎప్పుడూ వాటికి దగ్గరగా ఉంటూనే వాటిని సంరక్షిస్తుంటాయి. ఇలా పిల్లల్ని మన రక్షణ వలయంలో ఉంచుకోవడం వల్ల వారిలో ఒక రకమైన ధైర్యం అలవడుతుంది. దీనివల్ల జీవితంలో ఎలాంటి ఆపద వచ్చినా వారు ధైర్యంగా ఎదుర్కోగలుగుతారంటున్నారు నిపుణులు.

గున్న ఏనుగు తన తల్లితోనే కాదు.. ఇతర ఏనుగులతోనూ ప్రేమగా ఉంటుంది. ఇందుకు ఆ పిల్ల ఏనుగు తల్లే కారణం. ఎందుకంటే తల్లి ఏనుగు చిన్న వయసు నుంచే తన పిల్లల్ని ఇతర ఏనుగులతో కలిసిపోయేలా ప్రోత్సహిస్తుందట! ఇలా మనమూ మన పిల్లల్ని.. మన బంధువులు, స్నేహితులతో కలుపుగోలుగా ఉండడం నేర్పితే.. వారిలో సామాజిక నైపుణ్యాలు అలవడతాయంటున్నారు. ఇది నలుగురిలోనూ దూసుకుపోయే శక్తిని వారికి అందిస్తుందంటున్నారు.

చిన్నారుల ఎదుగుదలలో తల్లిదండ్రులే కాదు.. వాళ్ల గ్రాండ్‌పేరెంట్స్ పాత్ర కూడా కీలకమే! కాబట్టి ఎలాగైతే పిల్ల ఏనుగులు వాళ్ల కుటుంబంతో గడిపే అవకాశం వాటి తల్లులు తమకు ఇస్తాయో.. అలాగే మన పిల్లల్ని వాళ్ల అమ్మమ్మ, నానమ్మ, తాతయ్య, అత్తలు, మామలు, ఇతర కుటుంబ సభ్యులతో గడిపేలా ప్రోత్సహించాలంటున్నారు నిపుణులు. దీనివల్ల అనుబంధాల విలువేంటో చిన్నారులు తెలుసుకోగలరని చెబుతున్నారు.

ఏనుగులు తమ తోటి జంతువులు చేసే పనుల్ని సునిశితంగా పరిశీలిస్తాయట! ఈ క్రమంలోనే పిల్ల ఏనుగులు చాలా విషయాలు నేర్చుకుంటాయట! కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇలాంటి అలవాటును అలవర్చాలంటున్నారు నిపుణులు. ఎప్పుడూ మొబైల్స్‌తో గడపడం కాకుండా.. పుస్తకాలు చదవడం, ఇతర మంచి పనుల్ని తాము చేస్తూ.. పిల్లలూ చేసేలా ప్రోత్సహించాలంటున్నారు. ఫలితంగా పిల్లలకు మంచి నడవడిక అలవడుతుంది.

ఏనుగులు ఎంత ఓపిగ్గా, ప్రశాంతంగా ఉంటాయో మనం చూస్తుంటాం. తల్లి ఏనుగులోని ఈ లక్షణాల్నే పిల్ల ఏనుగులూ పుణికిపుచ్చుకుంటాయి. ఇదే విధంగా పేరెంట్స్ కూడా ప్రశాంతంగా ఉంటూ, పిల్లలు చెప్పేది ఓపిగ్గా వింటూ.. వారి సమస్యలు తీర్చాలి. అప్పుడే వాళ్లూ ఏదీ దాచుకోకుండా పంచుకోగలుగుతారు. ఈ పారదర్శకత పేరెంట్స్‌కి-పిల్లలకు మధ్య అనుబంధాన్ని పెంచుతుంది. అలాగే ఓపిక, ప్రశాంతత.. పిల్లలూ భవిష్యత్తులో మంచి నిర్ణయాలు తీసుకునేందుకు సహకరిస్తాయి.

ఏదైనా జంతువు ఒక్క ఏనుగు మీద దాడి చేస్తే.. అన్ని ఏనుగులు గుమిగూడి ప్రతిదాడి చేయడం కొన్ని వీడియోల్లో చూస్తుంటాం. ఇలా కుటుంబంలోనూ అందరూ సమష్టిగా ఉండడం వల్ల ఎలాంటి ఆపదనైనా కలిసికట్టుగా ఎదుర్కోవచ్చని పిల్లలకు అర్థమవుతుంది. కాబట్టి పిల్లల ముందు భార్యాభర్తలిద్దరూ కీచులాడుకోవడం కాకుండా.. స్నేహితుల్లా మెలగాలి. దీనివల్ల వారూ పెద్దయ్యాక వారి భాగస్వామితో ప్రేమగా ఉండగలుగుతారు.

### అతి వద్దు!

అయితే ఏనుగుల్ని చూసి నేర్చుకోమన్నారు కదా అని.. ఎప్పుడూ పిల్లల వెంటే ఉంటూ వారిని అతి గారాబం చేయడం, ప్రతి విషయంలో వారిని అదుపు చేసి వారి స్వేచ్ఛను హరించడం, ఆసక్తి ఉన్న అంశాల్లో ప్రోత్సహించకపోవడం.. వంటి పొరపాట్లు అస్సలు చేయకూడదంటున్నారు నిపుణులు. దీనివల్ల వాళ్లు మరీ సున్నిత మనస్కులుగా తయారయ్యే అవకాశాలూ ఉన్నాయంటున్నారు. కాబట్టి మనం నేర్పే ఏ విషయమైనా వారిలో అభద్రతను తొలగించి.. ధైర్యంగా ముందుకు సాగేలా ఉండాలంటున్నారు.

# నేలపైనే కూర్చొని తినాలట!





**ఈరోజుల్లో నేల మీద కూర్చొని భోజనం చేసేవారు చాలా తక్కువమందే! ఎందుకంటే ప్రతి ఇంట్లోనూ డైనింగ్ టేబుల్ ఓ భాగమైపోయింది. కానీ దీని కంటే నేలపై కూర్చొని తినడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చోవడం వల్ల ఆరోగ్యపరంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు.ఈరోజుల్లో నేల మీద కూర్చొని భోజనం చేసేవారు చాలా తక్కువమందే! ఎందుకంటే ప్రతి ఇంట్లోనూ డైనింగ్ టేబుల్ ఓ భాగమైపోయింది. కానీ దీని కంటే నేలపై కూర్చొని తినడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చోవడం వల్ల ఆరోగ్యపరంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి..**

### కండరాలు దృఢంగా!

నేల మీద కూర్చొని తినడం చాలా సౌకర్యంగా ఉంటుంది. అలాగే దీనివల్ల పొట్ట చుట్టూ ఉండే కండరాల్లో నొప్పి ఉంటే తొలగిపోతుంది. ఇలా రోజూ కింద కూర్చొని తినడం అలవాటు చేసుకుంటే కండరాల్లో కదలిక పెరిగి అవి ఫ్లెక్సిబుల్‌గా, దృఢంగా మారతాయి. అలాగే ఈ భంగిమ వివిధ రకాల శారీరక నొప్పుల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుందంటున్నారు నిపుణులు.

### జీర్ణక్రియ సాఫీగా..

కింద కూర్చొని నేలపై ప్లేట్ పెట్టుకుని తినడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంటున్నారు నిపుణులు. ఈ ప్రక్రియలో భోజనం నోట్లో పెట్టుకోవడానికి ముందుకు వంగడం, తిరిగి వెనక్కి రావడం.. ఇలా వెంటవెంటనే చేసే భంగిమల వల్ల ఆహారం జీర్ణం కావడానికి అవసరమైన ఆమ్లాలు శరీరంలో ఉత్పత్తవుతాయట. తద్వారా జీర్ణ సంబంధిత సమస్యలు రాకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే శరీరానికి కావాల్సిన శక్తి కూడా అందుతుంది.

### బరువు తగ్గచ్చు..

నేలమీద కూర్చొని భోంచేయడం వల్ల బరువు కూడా తగ్గచ్చుట! అదెలాగంటే.. సాధారణంగా మనకు సరిపోయేంత తిన్నామా? లేదా? అనే విషయం తెలియడానికి పొట్ట నుంచి మెదడుకు సిగ్నల్స్ అందించే నాడి ఒకటి ఉంటుంది. డైనింగ్ టేబుల్‌పై తినడం కంటే కింద కూర్చొని తినడం వల్ల ఈ నాడి మరింత సమర్థంగా పనిచేస్తుందట! కాబట్టి మనకు సరిపోయేంత ఆహారం మాత్రమే తీసుకుంటాం.. ఫలితంగా బరువును అదుపులో ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

### బంధాలు పటిష్టం..

ఒకసారి మీ కుటుంబ సభ్యులందరితో కలిసి హాయిగా కింద కూర్చొని తినండి.. మనసుకు ఎంత ప్రశాంతంగా ఉంటుందో మీకే అర్థమవుతుంది. ఇది పరోక్షంగా అనుబంధాల్నీ పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు.అయితే నడుమునొప్పి, కీళ్ల నొప్పులు ఉన్న వారు మాత్రం.. వైద్యుల సలహా, తమ సౌకర్యం మేరకు ఎక్కడ కంఫర్ట్‌గా ఉంటే అక్కడ కూర్చొని తినడం మేలు!

## బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాలు ఏర్పాటు

**పులివెందులలో వైఎస్ విగ్రహాల ఏర్పాటుపై అభ్యంతరం**

**అధికార టిడిపి సభ్యుల ప్రస్తావన**

**వైఎస్‌ను కించపరిచారంటూ మండలిలో బొత్స వాకౌట్**

అమరావతి,సెప్టెంబర్24(సాక్ష్యం): బహిరంగ ప్రదేశాల్లో అనధికార విగ్రహాలు ఏర్పాటుపై శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. పులివెందులలో ప్రజా నిధులతో అనధికారికంగా వైఎస్ విగ్రహాలు ఏర్పాటు- చేశారని టీడీపీ సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో వైఎస్ఆర్ విగ్రహాల కూడళ్ల అభివృద్ధి పేరిట కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అనధికారికంగా విగ్రహాలు ఏర్పాటు- చేయకుండా చర్యలు తీసుకోవాలని టీడీపీ సభ్యుడు బి తిరుమలనాయుడు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరారు. అయితే టీడీపీ ఎమ్మెల్సీల వ్యాఖ్యలపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డిని కించపరిచేలా సభ్యులు మాట్లాడారని మండిపడ్డారు. ఇందుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు- విపక్షనేత బొత్స ప్రకటిస్తూ.. సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఆపై ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో బహిరంగ ప్రదేశాల్లో 2524 విగ్రహాలను అనధికారికంగా ఏర్పాటు- చేసినట్లు- చెప్పారు. ఇందులో జాతీయ రహదారులపై 38, రాష్ట్ర రోడ్లపై 1671, రాష్ట్ర హైవేలపై 815 ఉన్నట్లు- తెలిపారు. నాయకుల విగ్రహాల ఏర్పాటు-లో నియంత్రణను అమలు చేస్తూ.. 2013, ఫిబ్రవరి 18న జీవో ఎంఎస్ నెంబర్ 18 ద్వారా ప్రభుత్వం కొన్ని నిర్దేశాలతో ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తుచేశారు. పబ్లిక్ రోడ్లు, కాలి బాటలు, పక్క మార్గాలు, ఇతర ప్రజా వినియోగ ప్రదేశాలలో విగ్రహాల ఏర్పాటు-, కట్టడాల నిర్మాణానికి ఎటు-వంటి అనుమతి ఇవ్వరాదని అందులో ఉందన్నారు. హై మాస్ట్ లైట్స్, స్ట్రీట్ లైట్స్, విద్యుదీకరణ, ట్రాఫిక్, టోల్ మౌలిక సదుపాయాలు, రోడ్ల అభివృద్ధి, సుందరీకరణ వంటి పబ్లిక్ యుటిలిటీ-, సుందరీకరణకు సంబంధించిన పనులకు ఈ నిషేధం వర్తించదని తెలిపారు. మార్గదర్శకాల ప్రకారం అనధికారికంగా ఏర్పాటు- చేసిన విగ్రహాలను తొలగింపును కలెక్టర్లకు ఆదేశాలిచ్చామన్నారు.

పులివెందులోని కూడళ్ల సుందరీకరణకు ప్రణాళిక శాఖ రూ. 3.50 కోట్లు- నిధులు మంజూరు చేసి, పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు. కడప పట్టణంలోని సర్కిళ్లను మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ, డిఎంఎస్ రూ. 7.21 కోట్లు- నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 2019లో ఇచ్చిన జీవో ప్రకారం ఇప్పటి వరకు ఉన్న విగ్రహాలకు ఎటు-వంటి అనుమతి ఇవ్వలేదని.. ఉన్న విగ్రహాలను తొలగించడానికి కూడా అనుమతి ఇవ్వలేదని వెల్లడించారు. అనధికారికంగా ఏర్పాటు- చేసిన విగ్రహాల విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి బీసీ జనార్ధన్ సమాధానం ఇచ్చారు.

## ధ్వజారోహణంతో తిరుమల బ్రహ్మోత్సవాలు ప్రారంభం

తిరుమల,సెప్టెంబర్24(సాక్ష్యం: అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టం ధ్వజారోహణం వైభవంగా జరిగింది. బుధవారం సాయంత్రం మీనలగ్నంలో ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ నిర్వహించిన ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. రాత్రి తొమ్మిది గంటలకు నిర్వహించే పెద్దశేష వాహన సేవతో బ్రహ్మోత్సవాల



వాహన సేవలు ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏర్పాటు చేసిన తొలి ధర్మకర్తల మండలి హయంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు తితిదే సిద్ధమైంది. ఉత్సవాలను పురస్కరించుకుని సీఎం చంద్రబాబు దంపతులు ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు- వస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ బుధవారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు. ఈ సందర్భంగా గాయత్రి అతిథి గృహం వద్ద చంద్రబాబు, లోకేశ్‌కు తితిదే చైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ స్వాగతం పలికారు. ఈరోజు రాత్రికి తిరుమలలోనే బస చేయనున్న చంద్రబాబు.. 25న ఉదయం 9.10కి వెంకటాద్రి నిలయానికి చేరుకుని ఏఐ ఇంటిగ్రే-టె-డ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ తదితరాలను ప్రారంభిస్తారు. 9.50 గంటలకు తిరుమల నుంచి బయలుదేరి తిరుపతి చేరుకుంటారు. అనంతరం 10.40కి తిరుగు ప్రయాణమవుతారు.

## మరో రెండు బిల్లులకు అసెంబ్లీ ఆమోదం

అమరావతి,సెప్టెంబర్ 24(సాక్ష్యం): ఏపీ అసెంబ్లీ బుధవారం రెండు బిల్లులకు ఆమోద ముద్ర వేసింది. అక్వా డెవలప్‌మెంట్ అథారటీ- సవరణ బిల్లుతోపాటు- గ్రామ, వార్డు సచివాలయాల సవరణ బిల్లుకు ఆమోదం తెలిపాయి. బుధవారం అసెంబ్లీలో రెండు బిల్లులు.. అక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారటీ- సవరణ బిల్లుతోపాటు- గ్రామ, వార్డు సచివాలయం చట్ట సవరణ బిల్లులను కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించిన చట్ట సవరణ బిల్లును మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అలాగే ఆక్వా, సహకార శాఖలకు సంబంధించి చట్ట సవరణ బిల్లును వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టారు. కూటమి ఎమ్మెల్యేల మద్దతుతో సదరు బిల్లులకు ఆమోద ముద్ర వేశారు. మరోవైపు మంగళవారం అసెంబ్లీలో మూడు బిల్లులతోపాటు- ఒక తీర్మానానికి ఏకగ్రీవ ఆమోదం లభించిన విషయం విదితమే. ఎస్సీ వర్గీకరణ బిల్లు, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు, భారతీయ నాగరిక్ సురక్షా సవరణ బిల్లులకు సభ ఆమోదం తెలిపింది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం
### కోస్తాంధ్రకు వర్షసూచన

విశాఖపట్నం,సెప్టెంబర్ 24(సాక్ష్యం): ఉత్తర ఒడిశా, వాయువ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడనం మరింతగా ప్రభావం చూపనుంది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, గురువారం ఉత్తర మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది 26న బలపడుతూ వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఈ వాయుగుండం 27వ తేదీన దక్షిణ ఒడిశా - ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరం మధ్య ప్రాంతాన్ని దాటే సూచనలు ఉన్నాయని అధికారులు తెలిపారు.

పశ్చిమ బెంగాల్ ఉపరితల ఆవర్తనం నుండి ద్రోణి దక్షిణ ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఉత్తర అంతర కర్ణాటక మీదుగా దక్షిణ ఇంటీ-రియర్ కర్ణాటక వరకు విస్తరించి ఉంది. ఈ ద్రోణి ప్రభావంతో రాబోయే ఐదురోజుల పాటు- ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. రాబోయే 24 గంటల్లో ఉత్తర కోస్తాలోని పార్వతీపురం, శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లా ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# విజయవాడలో ఉపరాష్ట్రపతి పర్యటన

**ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్, చంద్రబాబు తదితరులు**

**ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న రాధాకృష్ణన్**

**పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్‌కు హాజరు**

**ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ అంటూ కితాబు**

విజయవాడ,సెప్టెంబర్24(సాక్ష్యం): తొలిసారి విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం ఇంద్రకీలాద్రి ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ఎండోమెంట్ కమిషనర్ సీహెచ్ రామచంద్ర మోహన్, మంత్రి పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్చంద్, బోర్ర గాంధీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ- సభ్యులను, మీడియా మిత్రులను కలిసి వైస్ ప్రెసిడెంట్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆపై ఇంద్రకీలాద్రి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి



దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచరం పొందారు. తరువాత అమ్మవారి లడ్డూ ప్రసాదాన్ని, చిత్రపటాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ ఈవో అందజేశారు. తరవాత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. విజయవాడ హాట్ సిటీ-.. కూల్ పీపుల్. ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది. ఈ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధ్రప్రదేశ్' అని ఉపరాష్ట్రపతి అన్నారు. అంతకుముందు విజయవాడ



పర్యటన నిమిత్తం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి దుర్గమ్మ సన్నిధికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్నారు. మరోవైపు ఉపరాష్ట్రపతి దుర్గమ్మ దర్శనం నేపథ్యంలో ఆలయంలో వీఐపీ, వీవీఐపీ దర్శనాలు నిలుపుదల చేశారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు వీఐపీ దర్శనాలు రద్దు చేశారు. వీఐపీలు, వీవీఐపీలు తమకి సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.

# ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం వద్దే ఉండాలి

**ప్రభుత్వానికి ఉండే బాధ్యత ప్రైవేట్‌కు ఎందుకు ఉంటుంది**

**పిపిపి విధానంపై గట్టిగా వ్యతిరేకించిన విపక్షనేత బొత్స**

**ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండలి నుంచి వాకౌట్**

అమరావతి,సెప్టెంబర్24(సాక్ష్యం): ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం చేతిలో ఉంటేనే న్యాయం జరుగు తుందని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.. మండలిలో విపక్షనేత మాట్లాడుతూ..పీపీపీ మోడ్ లో పెట్టిన కళాశాలలు ఫెయిల్ అయ్యాయని.. ప్రభుత్వం ఆధ్వర్యంలో కళాశాలలకు ఉండే బాధ్యత ప్రైవేటీకరణ జరిగితే ఉండవన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేస్తే చరిత్రహీనులుగా మిగులుతామని ఫైర్ అయ్యారు. తాము ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం కాదని.. కానీ విద్య, వైద్యం ప్రైవేట్ విధానానికి వ్యతిరేకమన్నారు.. వీటితో వ్యాపారం చేయాలని ఎవరైనా చూసినా వదిలి పెట్టమన్నారు. తాము ప్రజల మద్దతుతో అధికారంలోకి వస్తామని.. అప్పుడు వాళ్ళ సంగతి చూస్తామన్నారు.. కరోనా లాంటి విపత్తులు



సంభవిస్తే స్పెషాలిటీ- ఆస్పత్రుల అవసరం ఉంటుందని.. ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు.. వైద్యాన్ని, చదువును డబ్బులతో సభ్యులు కొలవటం సరికాదన్నారు.. ఏ ప్రైవేట్ సంస్థ అయినా స్వతంత్ర సంస్థ కాదని.. వాళ్ళు ప్రజలకు సేవ చేయటం కోసం పనిచేయరని స్పష్టం చేశారు. చంద్రబాబు ఎప్పుడూ ముఖ్యమంత్రి అయినా ఎంతసేపు ప్రైవేట్ ప్రైవేట్ అంటారని.. ఆయన మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఇలాగే చేస్తున్నారన్నారు.. విద్యా, వైద్యం కమర్షియల్ కాదు.. గత ప్రభుత్వ హయాంలో జగన్ తీసుకువచ్చారని మేం మద్దతుగా మాట్లాడటం లేదన్నారు.. మంచి ఎవరు చేసిన మంచి అనాలి.. అందుకే ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు గుర్తుంచుకుంటున్నామని చెప్పారు.. పీపీపీ అంటే వాళ్లకు అద్దెకు ఇవ్వటమే అని మీరే చెప్పారు.. అద్దె ఇంట్లో ఉన్నవాడు ఇల్లు ఎలా చూసుకుంటాడు.. వాళ్లకు బాధ్యత ఉంటుందా..? పోర్టులు కూడా ప్రైవేటీకరణకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ముడిపెడితే ఎలా..? సంక్షేమం ప్రభుత్వ బాధ్యతా? ప్రభుత్వం బేషజాలకు పోకుండా పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. మీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్నాం.. మేం ఎప్పుడు మొదలు పెట్టాం.. కోవిడ్ సమయంలో ఎవరైనా బయటకు వచ్చారా..? మీ నాయకుడు కోవిడ్ సమయంలో హైదరాబాద్ నుంచి బయటకు వచ్చారా..? పూర్తిస్థాయిలో పనులు జరగాలనే కొంత సమయం పడుతుంది కదా? మీరు చేయాల్సిన పనులు ఆపి మాపై నిందలు వేస్తున్నారు.. ఇప్పుడు పెట్టే ఖర్చు ఎవరి జేబులోంచి ఇవ్వటం లేదు. నాబార్డు నిధులు వాడుకోవచ్చు.. మాట్లాడితే పులివెందుల కళాశాలకు ఖర్చు పెట్టారు అంటారు.. అది రాష్ట్రంలో లేరా.. మేం అధికారంలో ఉన్నప్పుడు కుప్పం మున్సిపాలిటీ- మేమే చేశాం.. ప్రజారోగ్యాన్ని ప్రైవేటు- తాకట్టు- పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. అని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మీ లావాదేవీల కోసం, తాబేదార్ల కోసం ప్రైవేటుపరం చేయటానికి నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు- ప్రకటించి వెళ్లిపోయారు..

# హిందూపూరంలో చేనేతలకు భరోసా

**ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ**

**స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ మంజూరు**

**ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి సమీక్షించిన మంత్రి సవిత**

అమరావతి,సెప్టెంబర్24(సాక్ష్యం): హిందూపురంలో చేనేతలకు ఉపాధితో




పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు.

అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటు-పై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎస్సీడీపీ) ఏర్పాటు-పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు.

అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు-, నేతన్నలకు శిక్షణ అందించే విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు- చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ.1.44 కోట్లు-, లబ్ధిదారులు రూ.7.12 లక్షలు వాటాగా ఇవ్వనున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు వారికి నేటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనుమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టు-కుని చేనేత దుస్తుల రూపకల్పనపై నేతన్నలకు శిక్షణ ఇవ్వనున్నట్లు- వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు. సిల్క్ శారీలో పట్టు- ఎంతో కీలకమని మంత్రి సవిత తెలిపారు. సిల్క్ శారీ తయారీలో అవసరమైన పట్టు- రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదని, దీంతో బెంగుళూరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టు- సాగు పెంచేలా చర్యలు తీసుకుంటు-న్నట్లు- వెల్లడించారు. ఇతర ఏ పంటల్లో లేనంత రాబడి పట్టు- సాగులో వస్తోందని, దీనిపై రైతుల్లో అవగాహన కల్పించనున్నామని తెలిపారు.

పట్టు- ఉత్పత్తి పెంచి, తద్వారా సిల్క్ చీరల తయారీలో ఏపీ బ్రాండ్ పెంచేలా నిర్ణయించినట్లు- మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సెరీ కల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామని బాలకృష్ణ తెలిపారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్‌ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై శిక్షణ ఇస్తున్నట్టు వివరించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఇది ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. హిందూపురంలో చేనేత కార్మికులకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వ స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ మంజూరు అయ్యిందని తెలిపారు. ఈ క్లస్టర్ ద్వారా 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు.

## అమరావతిపై వైకాపా కుట్రలు

**మూడు రాజధానుల పేరిట ముక్కలు**

**వారి విధ్వంసాన్ని సరిచేస్తున్నా**

**త్వం..వేగంగా పునర్నిర్మాణ పనులు**

**అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి నారాయణ**

అమరావతి,సెప్టెంబర్ 24(సాక్ష్యం): అమరావతిలో వైకాపా కుట్రల వల్ల జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. గతంలో పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లు ఇప్పుడు ముందుకు రాలేదని, అందుకే మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చిందన్నారు. రాజధాని నిర్మాణ పనుల్లో ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శాసనభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమరావతిలో సీఆర్డీఏ నుంచి 21 పనులు, ఏడీసీ నుంచి 64 పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసి మూడు ముక్కలాట ఆడిందని.. దీంతో అమరావతిలో అడవిలా పెరిగిన చెట్లను తొలగించేందుకు రూ.30 కోట్లు- ఖర్చు పెట్టాల్సి వచ్చిందన్నారు. రాజధానిలో ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జీల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. మార్చి 31 నాటికి 3,500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 2019కి ముందు పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంపై ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రశ్నించారు. పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్ల విషయంలో తేడా ఎందుకు చూపుతోందని అడిగారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపును పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.హడ్కో, ప్రపంచ బ్యాంకు ద్వారా రాజధాని నిర్మాణానికి రుణాలు తీసుకున్నాం. పనులు ప్రణాళికబద్ధంగా జరుగుతున్నాయి. పనులు పూర్తయ్యాక ప్రధానిని పిలిచి ప్రారంభోత్సవం చేస్తాం. ఆమదాలవలసలో అమృత్-2లో భాగంగా అక్రమాలు జరిగింది నిజమే. కట్ట నిర్మాణ పనులతో పాటు- మరికొన్నింటి విషయంలో నిధుల దుర్వినియోగం జరిగింది. కమిటీ- నివేదిక వచ్చింది.. దాని ప్రకారం చర్యలు తీసుకుంటామని నారాయణ తెలిపారు. ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జిల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాలు నిర్మాణం జరుగుతుందన్నారు. గత రెండు నెలలుగా వర్షాల వల్ల అమరావతి నిర్మాణ పనులకు ఆటంకం కలిగిందని తెలిపారు. ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు అమరావతి పనుల్లో పాల్గొంటున్నారని.. మార్చి 31 నాటికి 3500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జాతీయ,అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో టెండర్ నిబంధనలు పెట్టామని మంత్రి నారాయణ వెల్లడించారు.విశాఖ మౌలిక సదుపాయాలకు సంబంధించి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయ సమాధానం ఇచ్చారు. జీవీఎంసీని నియోజకవర్గాల ప్రాతిపదికన 10 జోన్‌లుగా విభజించామని... త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రకటించారు. జోనల్ కమిషనర్‌లకు అధికారాలపై పరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విశాఖలో రూ.665 కోట్లతో సీవరేజి ప్రాజెక్ట్‌కు త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. జీవీఎంసీ పరిధిలో తాగునీటి కోసం కొత్తగా ప్రాజెక్ట్ అమలు చేయనన్నామని తెలిపారు. విశాఖపట్నంలో డ్రెయిన్లు 4863 కి.మీ మేర అవసరం ఉండగా 3583 కిమీ మేర ఉన్నాయని.. మరో 193 కిమీ మేర డ్రెయిన్ల పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. విశాఖలో రోడ్లు వెడల్పు చేసిన చోట వివిధ కారణాలతో టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సింహాచలం టీడీఆర్ బాండ్లపై దేవదాయ శాఖ అధికారులతో చర్చిస్తున్నామన్నారు. తణుకు టీడీఆర్ బాండ్ల వివాదం తర్వాత ఇతర కార్పొరేషన్‌లలో బాండ్ల జారీ ఆలస్యం అయిందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# మృతుల కుటుంబానికి ఆర్థికసాయం



**వలిగొండ/ సెప్టెంబర్ 24 (సాక్షం):** మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన మొగిలిపాక నరసింహ, మహమ్మద్ చాంద్ బి లు ఇటీవల మృతి చెందగా మృతుల కుటుంబ సభ్యులను పైళ్ల వెంకట్ రెడ్డి శాలిని దంపతులు బుధవారం పరామర్శించి వారి తల్లిదండ్రులు పైళ్ల రమణమ్మ సత్యనారాయణరెడ్డి ఫౌండేషన్ ద్వారా మృతుల కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో పైళ్ళ రాజ వర్ధన్ రెడ్డి, తుమ్మల సత్యనారాయణరెడ్డి, వరకాంతం రాజేందర్ రెడ్డి, మంచోజు పరిపూర్ణాచారి, ఈతాప మల్లేశం, పోలేపల్లి నరసింహ, మొగిలిపాక ఎల్ల స్వామి, లింగాల నరసింహ, మొగిలిపాక నరేష్, ఎం.డి జహంగీర్, ఎండి చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



**వలిగొండ/ సెప్టెంబర్ 24 (సాక్షం):** మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన ఎర్ర కమలమ్మ వయోభారంతో బుధవారం మృతి చెందగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి మృతురాలి కుమారుడు ఎర్ర గుట్ట కు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, తాజా మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన పాలకమండలి ధర్మకర్త కొడితాల కర్ణాకర్, బుర్ర మల్లేష్, జినుకల మల్లయ్య, లోతుకుంట రాములు, నల్ల రాములు, వెలిమినేటి పెంటయ్య, రెబ్బాస్ నరేష్, జినుకల నారాయణ, నల్ల రామచందర్, కొప్పుల దాసు, కొప్పుల బాలరాజు, ఎండి దస్తగిరి, శివరాత్రి యాదయ్య, బత్తిని నరసింహ, బైకాని విక్రం, బద్దం భీమార్జున్ రెడ్డి, జినుకల నరసింహ, ఎర్ర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### పాలమూరు రెడ్డి సేవ సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



బుధవారం బికె రెడ్డి కాలనీలోని పాలమూరు రెడ్డి సేవ సమితి బిబికర్ రెడ్డి మినీ కన్వెన్షన్ హాలులో మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి బెక్కరి అనిత మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలను ప్రతి మహిళకు ఒక పండుగ అని తెలిపారు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు మల్లు సరస్వతి, స్వరూప, శోభ, వరలక్ష్మీ, నర్మదా, శశికళ, హేమలత, ఉదయశ్రీ,వనజ, సుమతి, ఉమాదేవి, గీత, అనిత, శ్రీలత, కవిత, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు

# నూతి ప్రణతి విజయాన్ని అభినందించిన ఎమ్మెల్సీ వైస్ చైర్మన్ బండ ప్రకాష్





**హైదరాబాద్: సాక్షం న్యూస్ 24:** రంగారెడ్డి జిల్లా ఎన్టీఆర్ నగర్ నివాసి.ప్రణతి ఇటీవలే ఆర్.వి.ఎం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా ఎమ్మెల్సీ వైస్ చైర్మన్ శ్రీ బండ ప్రకాష్,ఆమెను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతి ప్రణతి కృషి, కట్టుదిట్టమైన పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత్వాన్ని ప్రశంసిస్తూ బండ ప్రకాష్ ఆమెను.భవిష్యత్తు వైద్య సేవల్లో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రణతి తల్లిదండ్రులు. నూతి చలపతి కీర్తన.ఈ సందర్భంలో ఎమ్మెల్సీ వైస్ చైర్మన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### చార్మినార్ వద్ద బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం పట్ల శిల్పారెడ్డికి అభినందనలు తెలిపిన బిజెపి మాజీ డివిజన్ అధ్యక్షులు మల్లా ప్రకాష్





**ఉప్పల్, సెప్టెంబర్ 24 (సాక్షం)...** భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద జరిగిన బతుకమ్మ ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల ఆ పార్టీ సీనియర్ నాయకులు, నాచారం డివిజన్ మాజీ అధ్యక్షుడు మల్ల ప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఉప్పల్ లోని శిల్పారెడ్డి నివాసానికి నాచారం భాజపా, మహిళా మోర్చా నేతలు పెద్ద సంఖ్యలో చేరుకుని పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే పూల పండుగ బతుకమ్మను జాతీయ పండుగగా గుర్తించేలా కృషి చేయాలని ఆమెకు విన్నవించారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చార్మినార్ వద్ద జరిగిన బతుకమ్మ సంబరాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఉప్పల్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడం పట్ల శిల్పారెడ్డి సంతోషం వ్యక్తం చేసినట్లు ప్రకాష్ వెల్లడించారు. కార్యక్రమంలో నాచారం డివిజన్ బీజేపీ నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, నవీన్ కుమార్, అనిత రెడ్డి, దయానంద గౌడ్ ,పాదం వెంకటేష్, అభిషేక్ గౌడ్, ఉదయ్ కిరణ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, నవీన్ గౌడ్, సాయి గౌడ్, ఆనంద్ గుప్తా, రాజిరెడ్డి,మాధవి, సబిత, వరలక్ష్మి, హరినాథ్ రెడ్డి, జ్యోతి రెడ్డి, వర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### జేఎన్టీయూ హెచ్ ఇంజినీరింగ్ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు





**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి సెప్టెంబర్.24. సాక్షం న్యూస్** మహబూబాబాద్ లోని జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ ఉత్సవాలు ఇంజనీరింగ్ కళాశాలలో మొట్టమొదటిసారిగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే బతుకమ్మ పండుగను కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులతో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచింగ్ %c% నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### నాచారం హెచ్ఎంటి చెరువు కట్టపై రోడ్డు మరమ్మతు పనులు చేయించిన కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**ఉప్పల్, సెప్టెంబర్ 24 (సాక్షం) ....** నాచారం హెచ్ఎంటి నగర్ చెరువు కట్టపై హెచ్ఎంటి నగర్ నుండి హైకోర్టు కాలనీ వరకు ఉన్న వాకింగ్ ట్రాక్ మట్టి రోడ్డు గుంతలు ఏర్పడి స్థానిక వాకర్లకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో రూ.17 లక్షల వ్యయంతో వాకింగ్ ట్రాక్ రోడ్డును పునరుద్ధరించే పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుంతలను పూడ్చి, మట్టిని వేసి రోడ్డును చదును చేసి వాకింగ్ చేసుకునే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యవంతమైన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులను బుధవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు యాదగిరి రెడ్డి, నర్సింగ్ రావు, కిరణ్,ముక్తాల్, రామరాజు, సాయి జన్ శేఖర్, కట్ల బుచ్చన్న గౌడ్, విట్టల్ యాదవ్, భూపాల్ రెడ్డి, దాసరి కర్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్
జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ వాసిని రెడ్డి



**సాక్షం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి అమ్మవారిప్రత్యేక పూజలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,ప్రముఖ సంఘ సేవ అవార్డు గ్రహీత బండారి గంగాధర్, శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు వంజరి కొండలు శివంపేట్ మండల నాయకులు మన్నే శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, నరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మొక్క పెంచిన వ్యక్తి పై కేసు నమోదు



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 24( సాక్షం న్యూస్ )** జర్నలిస్ట్ షేక్ ఫయాజ్ కల్హేర్ మండలం లోని దేవునిపల్లి గ్రామం కు చెందిన వ్యక్తి చిన్న నేమిల మల్లేశం తండ్రి సంగయ్య ,వయసు:25 సంవత్సరాలు ఇతను తన ఇంటి కాంపౌండ్ వాల్ లోపల ఎవరూ గుర్తు పట్టకుండా గంజాయి మొక్కను పెంచుతున్నాడు అని తెలియడం తో ఎస్ ఐ మరియు సిబ్బంది వెళ్లి తనిఖీ చేయగా ఒక గంజాయి మొక్క దొరికింది. వెంటనే దానిని సీజ్ చేసి చేయడం జరిగింది. ఇట్టి విషయం తెలిసిన సి ఐ శ్రీనివాస్ రెడ్డి గారు అయిన వెంకట రెడ్డి సార్ వచ్చి సంఘటన స్థలం ను పరిశీలించినారు . కావున ఎవరైనా ఎక్కడైనా ఒక్క మొక్క నైన పెంచినా వారిపై కేసు నమోదు జైల్ కు పంపించడం జరుగుతుంది అని మరియు మండల పరిధి లోని ప్రజలు ఇట్టి విషయం ను గమనించి ఎవరు కూడా గంజాయి మొక్కల ను పెంచరాదు అని ఒకవేళ అలా పెంచితే గవర్నమెంట్ పథకాలు రావు అని సి ఐ గారు తెలపడం జరిగింది.

# ఓయూలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**- ఉద్యోగులతో బతుకమ్మ ఆడిన మంత్రి కొండ సురేఖ**





**సికింద్రాబాద్, సెప్టెంబర్ 24 (సాక్షం)...** తెలంగాణ ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పూల పండుగ బతుకమ్మ ఉత్సవాలను బుధవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం వైభవంగా నిర్వహించింది. పచ్చని క్యాంపస్ లో తీరొక్క పూలతో ఓయూ మహిళా ఉద్యోగులు పేర్చిన బతుకమ్మలను ఒక్క చోట చేర్చి... ఆట, పాటలతో తెలంగాణ బతుకుచిత్రాన్ని ఆవిష్కరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం, శోభారాణి మొలుగరం అధ్యక్షతన జరిగిన బతుకమ్మ ఉత్సవాలకు రాష్ట్ర పర్యావరణ, అటవీశాఖ మాత్యులు కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి ఆయువుపట్టగా పేర్కొన్నారు. రాష్ట్రానికి తలమానికంగా ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగుల ఐక్యతకు ఈ సంబరాలు నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని, గొప్పతనాన్ని ఐక్యంగా ప్రపంచానికి చాటాలని, భవిష్యత్తు తరాలకు అందించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సహకారంతో ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన, ప్రశాంతమైన ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఇక్కడి ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడటం ఆనందంగా ఉందని మంత్రివర్యులు కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. ప్రజా పాలనలో తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆనందంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం కీలక భూమిక పోషించాలని ఆకాంక్షించారు. ఆ తర్వాత ఉద్యోగులతో కలిసి రాష్ట్ర మంత్రి వర్యులు కొండా సురేఖ, శ్రీమతి శోభారాణి మొలుగరం మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఆట పాటలతో ఉద్యోగులు సందడి చేశారు. ఈ వేడుకల్లో విశ్వవిద్యాలయ ఎన్.జి.ఓ. అసోసియేషన్, టెక్నికల్ స్టాఫ్, ఉద్యోగ సంఘాల నుంచి మహిళా ఉద్యోగులు కలసికట్టుగా పాల్గొని ఐక్యమత్యం స్ఫూర్తి, సామాజిక అనుబంధాన్ని చాటి చెప్పారు. వివిధ విభాగాలకు చెందిన మహిళా సిబ్బంది సాంప్రదాయ జానపద పాటలను లయబద్ధంగా పాడుతూ కార్యక్రమాన్ని ఉల్లాసభరితం చేశారు. సాంస్కృతిక వారసత్వం, జీవితం, ప్రకృతి, స్త్రీత్వం గురించిన కథలను తెలిపే ఎన్నో బతుకమ్మ పాటలతో ఉస్మానియా క్యాంపస్ పండుగ శోభను సంతరించుకుంది.

### ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు టైం స్కేల్ ఇవ్వాలని ఓయూలో నిరసన



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 24 (సాక్షం)....** ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణా ఉద్యమాల గడ్డ అయినటువంటి ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో "టైం స్కేల్" ఇవ్వాలని కోరుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ అదేవిధంగా ఓయూ ఉపకులపతికి విన్నవిస్తూ ముఖ్యంగా మా సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి వెళ్ళడానికి మేము తీసుకున్న వారం రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ విభాగాలు, కాలేజీలు, కార్యాలయాలనుండి ఉద్యోగులు ఏకమై నల్ల బ్యాడ్జి లను ధరించి ఓయూలో తమకు జరుగుతున్న అన్యాయాన్ని మీడియా ద్వారా తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.ఓయూలో వెట్టిచాకిరి చేస్తూ శ్రమదోపిడీకి గురవుతున్నామని, అతి తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ఇంటిఅద్దెలు, రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలు, ఈ అత్తెసరు జీతాలతో మేము సతమతమవుతున్నామని పేర్కొన్నారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి గుర్తించి మాకు వెంటనే "మినిమం టైంస్కేల్" ను వర్తింపజేయాలని తీవ్రమైన మనోవేదనతో అభ్యర్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యచందర్, ప్రధానకార్యదర్శి చేర్యాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాగిణి, ఉపాధ్యక్షులు డాక్టర్.కె. వీరేశం, ఉపాధ్యక్షులు యారాల రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ.కట్కూరి. శ్రీకాంత్, మహ్మద్ హస్సేన్ పాషా, యూ.చంద్రశేఖర్, కోశాధికారి. మహ్మద్. ముజాహిద్,రాక్ ఆర్టిస్ట్ డాక్టర్. వెంకన్న, రాజ్యలక్ష్మి, ప్రసన్న,అరుణ, యాదమ్మ, రోసిలిన్, శ్రీవిద్యా, శ్రీనివాసరెడ్డి, వెంకటేష్, ఇషా, సీతయ్య, రాజ్ కుమార్, సూర్యం.బాలరాజు,శివ కుమార్, విజయ్, వెంకటరెడ్డి, ప్రభాకర్, దినేష్,పైనాజ్ బేగం, అలీం,° ఒఖ, ప్రశాంత్, శ్రీనివాస్, సుధారాణి, మాధవీలత, సుగుణ, శారద, సైదాబేగం, మల్లమ్మ, ప్రమీల,మాలతి, మంజుల, రామమ్మ, వంశీధర్ రెడ్డి, నర్సింగ్,రంగన్న, అజయ్, తకీఉద్దీన్,మమత పాల్గొన్నారు.

# దారి మళ్లుతున్న యూరియా

- చోద్యం చూస్తున్న వ్యవసాయ అధికారులు
- యూరియా సరిపడా అందుబాటులో ఉంచాలని డిమాండ్

ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వనం సుధాకర్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 24. (సాక్షం)...** రైతుల పంటల ప్రయోజనార్థం వస్తున్న యూరియా బ్లాక్ కు తరలిస్తూ కొందరు ప్రైవేట్ డీలర్లు సొమ్ము చేసుకుంటున్నారని, ఇదంతా చూస్తూ వ్యవసాయ అధికారులు చూసినట్లు వ్యవహరిస్తున్నారని ఎంసిపిఐ యు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్ ఆరోపించారు. ఏర్పాటుచేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పంటల అదును దాటిపోతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కావడం లేదని ఒకవైపు రైతు తీవ్ర కష్టాల్లో ఉంటే వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రైవేట్ డీలర్ల చేతుల్లోకి వెళ్లిన యూరియాకు అదనంగా రేటు పెంచుతూ లింకులు అంటగడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియా అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ జిల్లా నాయకులు నర్సింలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులవే కక్షపూరిత రాజకీయాలు

– నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి





**పెద్ద శంకరంపేట్ సెప్టెంబర్ 24. (సాక్ష్యం)** బీఆర్ఎస్ నాయకులే కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ వారి ప్రభుత్వ హయాంలో ఏకపక్షంగా వ్యవహరించారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం ఆయన పెద్ద శంకరంపేట విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కళ్యాణ్ లక్ష్మి చెక్కుల మంజూరును తాను ఒక్కటి కూడా ఆపింది లేదని ఈ విషయం తాసిల్దార్ కార్యాలయంలో అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందకుండా అడ్డుకున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటిని లబ్ధిదారులకు ఇప్పించేలా చర్యలు తీసుకున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కల్యాణ లక్ష్మి చెక్కుల మంజూరులో ఎలాంటి పక్షపాతం లేకుండా కాంగ్రెస్ హయాంలోని అందరికీ అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఆయన హితవు పలికారు. ఈ విషయాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని వారే సరైన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గీతం విశ్వవిద్యాలయంలో

## విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు





**పటాన్ చెరు సెప్టెంబర్ 24. (సాక్ష్యం)** విద్యార్థులు తరగతి గదిలోనే కాకుండా, ఇతరత్రా రంగాల్లోనూ చురుకుగా పాల్గొని సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో రుద్రారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సాంకేతికత, స్థిరత్వం, చర్చ, సామాజిక సేవ, సృజనాత్మక వ్యక్తీకరణ వంటి విభిన్న కార్యక్రమాలు నిర్వహించారు ఈఈసీఈ విద్యార్థుల కోసం రోబోటిక్స్ 2.0 కార్యశాల నిర్వహించగా, జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) కొత్త సభ్యుల నియామకాన్ని ప్రారంభించింది. విశ్వవిద్యాలయం హరిత నిబద్ధతలో భాగంగా చరైవేతి విభాగం టాలెంట్ కేఫ్ వెనుక మొక్కలు నాటారు,మేధోపరమైన చర్చలను ప్రోత్సహించడానికి డిబేట్ సొసైటీ %న్యూజు%-7 పేరిట వ పోటీలను నిర్వహించరు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్త వాలంటీర్లకు స్వాగతం పలికారు, విద్యార్థుల సృజనాత్మకత, కెరీర్ సంసిద్ధతను పెంపొందించేందుకు ట్రైనింగ్ %డ% ఫెసిలిటీ సెంటర్ (టీఎఫ్సీ) రూపొందించిన బియాండ్ నంబర్స్ లఘు చిత్రాన్ని ప్రదర్శన నిర్వహించారు బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు మేజర్, మైనర్ సబ్జెక్టుల ఎంపికపై అవగాహన కల్పించారు.ఆవిష్కరణ, సేవ, వ్యక్తిగత వృద్ధి ద్వారా విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నిపుణులుగా తీర్చిదిద్దడమే గీతం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## నూతన జహీరాబాద్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ దేవుజా

– స్వాగతం పలికిన పి రాములు నేత – జాగో తెలంగాణ వ్యవస్థాపకులు



**జహీరాబాద్, సెప్టెంబర్ 24. (సాక్ష్యం)** నూతన రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ గా విచ్చేసిన అధికారి కి జాగో తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు పి.రాములు నేత వారి కార్యవర్గంతో వెల్లి ఘనంగా స్వాగతం పలికారు తర్వాత కార్యక్రమంలో జహీరాబాద్ లో తిష్ట వేసిన కొన్ని సమస్యలపై చర్చించగా సానుకూలంగా స్పందించిన రెవిన్యూ డివిజన్ అధికారి త్వరలో సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసి దశలవారీగా సమస్య లను అన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో జాగో తెలంగాణ వ్యవస్థాపక కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్ మాదినం శివ ప్రసాద్ మహమ్మద్ ఫసియోద్దీన్ అరవింద్ పేర్ల దశరథ్ పాల్గొని రెవిన్యూ డివిజనల్ అధికారికి శాల్వా పూలమాలతో సన్మానించినారు.

## తల్లితండ్రులులేని పిల్లలకు అఖిల రాజ్ ఫౌండేషన్ చేయూత

– పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తాం

– చిన్నారులను దత్తత తీసుకుంటున్న అఖిల్ రాజ్ ఫౌండేషన్



**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 24. (సాక్ష్యం)** ందుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ వార్డుకు చెందిన సంగోజి వెంకటస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆయన భార్య పల్లవి సహితం ఆరేళ్ల క్రితం మరణించింది. వారి కుమారుడు విషగ్న, కూతురు తేజేశ్వని తల్లి తండ్రులు కోల్పోయి అనాథలుగా మారారు. సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూకట్ పల్లి ఎస్ఐ తౌడ సత్యనారాయణ చిన్నారులను చేరదీయడానికి ముందుకొచ్చింది. బుధవారం బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులను ట్రస్టు సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ పిల్లల బంధువులు ఒప్పుకుంటే పిల్లలను దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చిందని తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఆదుకోవడమే ధ్యేయంగా అఖిల రాజ్ ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు. అనాథలైన పిల్లలకు మానవత్వం ఉన్న వాళ్ళు సహకారం అందించాలని కోరారు. బాధిత కుటుంబ సభ్యులు పౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బిట్ల భాస్కర్, ఇనుప రవి, కంకణాల చంద్రం, ఏడవేణి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)

### తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి





**జహీరాబాద్, సెప్టెంబర్ 24. (సాక్ష్యం)** పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ యన్.గిరిధర్ రెడ్డి నివాసంలో బుధవారం జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 19 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధి దారులకు సీఎం రిలీఫ్ ఫండ్(సీఎంఆర్ ఎఫ్) చెక్కులను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు. (1)రాజు మైకలి-47,500/- (2)ఎండీ సోహైల్ షా-25,000/- (3)అబ్దుల్ నబీ-27,000/-(4)కళ్యాణ్ ఉమాదేవి-60,000/ (5)దామా వతి -60,000/- (6)వోతి శ్రీనివాస్-29,500/-(7)ఎస్ మహేష్ కుమార్-60,000/- (8) దోమల రమేష్-60,000/- (9)పర్వీన్ బేగం-35,000/- (10)చౌహాన్ రవీందర్- 50,000/- (11) బేగరి దశరథ్-50,000/- (12)బి.నవాబ్ మియా-24,000/- (13)ఎండీ షాబుద్దీన్-60,000/- (14)ఎదిగి దత్త గౌడ్-30,000/- (15)ఎన్ అశ్వని-30,500/- (16)ఎన్ అశ్వని-30,500/- (17)పవార్ రేణుకా బాయి-20,000/- (18)మంగలి సురేష్-60,000/- (19)తలారి బిక్షపతి -55,000/- మొత్తం = 1,053,500/- ఈ సందర్భంగా యన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుం దన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటు లోకి తీసుకువచ్చిందని వివరించారు.ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ కి, సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కీ, డా॥సిద్దం. జ్వల్ రెడ్డి కు చెక్కులు పొందిన లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాంలింగా రెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, మండల అధ్యక్షులు నర్సింహా రెడ్డి,మాజీ వైస్ యం.పి.పి వి.రాములు, డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని,మైనార్టీ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు జమిలాలోద్దిన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమయ్య, నర్సింహా రెడ్డి, ప్రతాప్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, కిరణ్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, మల్లికార్జున్, నర్సింహులు, ఇమామ్ పటేల్,హన్మంత్ రెడ్డి, బర్కత్ మరియు కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లబ్ది దారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ దేశానికి ఇచ్చిన వరం

- ప్రజాక్షేమం కోసమే జిఎస్టి తగ్గింపు
- అన్ని వర్గాల ప్రజలకు నిత్యవసర వస్తువుల తక్కువ ధరకు
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- ప్రధాని పుట్టినరోజు సందర్భంగా రామాయంపేటలో ఎస్సీ కాలనీ మెగా ఉచిత వైద్య శిబిరం
- ప్రారంభించిన ఎంపీ రఘునందన్ రావు





**రామాయంపేట సెప్టెంబర్ 24. (సాక్ష్యం)** దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా రామాయంపేట పట్టణంలో ఎస్సీ కాలనీలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి పేద ప్రజల ఆర్థిక స్వలంబన పెంచడానికి కేంద్ర ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేయడం కాకుండా నిత్యవసర వస్తువులు ఎలక్ట్రానిక్ మధ్యతరగతిప్రజలు ఉపయోగించే అనేక వస్తువులను చౌకచేయడానికి 14% జీఎస్టీ ని ప్రధానమంత్రి ముందుకు వచ్చారన్నారు. ఇలాంటి ప్రధానమంత్రి భారతదేశానికి రావడం దేవుడిచ్చిన వరమని అన్నారు.ప్రజా సంక్షేమం పారదర్శక పాలన స్వల్పమైన పనుల విధానం ప్రజలతో మమేకమై ప్రధానమంత్రి ప్రపంచంలోనే సంస్కరణ నేతగా కొనసాగుతున్నాడు. ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ పట్టణ బిజెపి అధ్యక్షుడు శీలం అవినాష్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి చిన్న వైన శ్రీనివాస్ రాగి రాములు జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్ వెలుముల సిద్ధ రాములు పట్టణ ప్రధాన కార్యదర్శి మన్నే ప్రవీణ్ కుమార్ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్ చంద్రశేఖర్ పట్టణ ఉపాధ్యక్షులు టంకరి లింగం మర్కు వెంకటేశం ఎస్సీ మోర్చా అధ్యక్షులు నిమ్మల స్వామి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్ ప్రశాంత్ గౌడ్ సీనియర్ నాయకులు వేముల రమేష్ నవత్ రాజు నాగరాజు కటిక కార్తీక్ అనిల్ కుమార్ నరేష్ యాదవ్ నాంపల్లి కన్నయ్య బండి సంతోష్ శ్రీకాంత్ శ్రీకాంత్ అశోక్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

– పెండింగ్ డిఏలను వెంటనే విడుదల చేయాలి – టిపిటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

**దుబ్బాక సెప్టెంబర్ 24. (సాక్ష్యం)** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్య లు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గాడి పల్లి తిరుపతిరెడ్డి రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున దుబ్బాక లో విలేకర్ల తో మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న ఉద్యోగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తుందని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల కు రావాల్సిన 5 పెండింగ్ డీ ఏ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.2023 జూలై నుండి రావాల్సిన పి ఆర్ సీ ను వెంటనే అమలు చేయాలని అన్నారు .317 బాధిత ఉపాధ్యాయులకు 190 జీ వో ను సవరించాలని, స్థానికత మీద ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలన్నారు.నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్యం పోస్టులను మంజూరు చేసి, ప్రమోషన్లు యివ్వాలన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, హైకోర్ట్ తీర్పు ను అనుసరించి 2003 డి.ఎస్. సి. ఉపాధ్యాయులకు పాతపెన్షన్ ను వర్తింపజేయాలన్నారు. వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని,గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని అన్నారు.స్కావెంజర్లకు 4 నెలల వేతనాలు మంజూరు చేయాలన్నారు. యంగ్ ఇండియా స్కూల్స్ కి అధిక బడ్జెట్ కేటాయించినట్లు అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు 15 శాతం బడ్జెట్ కేటాయించాలన్నారు.

## కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రులు

– అయ్యప్ప దేవాలయంలో భక్తులకు అన్నపూర్ణ దేవిగా దర్శనం



**చేర్యాల సెప్టెంబర్ 24. (సాక్ష్యం)** చేర్యాల పట్టణకేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి నవరాత్రులలో భాగంగా మూడవ రోజు భక్తులకు అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చారు.పూజలో పాల్గొన్న భక్తులు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతభిషేకలు నిర్వహించారు. అమ్మవారికి అలంకరణ కోసం మహిళలు గాజులను దండలుగా చేశారు.గాజుల అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన మహిళ భక్తులు పసుపు, కుంకుమ గాజులు సమర్పించి పూజించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం భక్తులు దంపతులతో పూజ కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టి మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు శబరి గిరీశ సేవ సమితి సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అన్నపూర్ణాదేవిగా దర్శనం



**నంగునూరు సెప్టెంబర్ 24. (సాక్ష్యం)** దేవి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని బుధవారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పాలమాకుల లో నెలకొల్పిన దేవి విగ్రహానికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి 20 రకాల నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే నంగునూరు, పాలమాకుల గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఉపాధి హామీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాదూరి రవీందర్





**కొమురవెల్లి, సెప్టెంబర్ 24. (సాక్ష్యం)** గ్రామీణ ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేతనాలను తక్షణం విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (%ూూఘౌఖ%) జిల్లా అధ్యక్షులు తాదూరి రవీందర్ డిమాండ్ చేశారు. బుధవారం కొమురవెల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ మదన్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కార్మికుల పట్ల చవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.సుమారు నాలుగు నెలలుగా కూలీల వేతనాలు పెండింగ్లో ఉండడం వల్ల వారికి తీవ్రమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే వేతనాలు నిలిపివేస్తున్నారని ఆయన ఆరోపించారు.కార్మిక వ్యతిరేక నిర్ణయాలు మానుకొని వెంటనే వేతనాలు విడుదల చేయాలి. కనీసం బతుకమ్మ, దసరా పండుగలకు అయినా డబ్బులు అందాలని కూలీలు ఎదురుచూస్తున్నారు. పండుగ రోజుల్లో డబ్బులు రాకుంటే వారు ఎలా జీవించగలరు, ఎలా సంబరాలు చేసుకోవాలి?" అని ఆయన ప్రశ్నించారు.ెంటనే వేతనాలు చెల్లించకపోతే మండల కార్యాలయం ముందు కూలీలను ఏకం చేసి ద్నులు విడుదలయ్యే వరకు ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉలంపల్లి సాయిలు, కమిటీ సభ్యులు కనుగుల రాజు, కూలీలు తాదూరి నర్సయ్య, ఒర్సుట్ మల్లయ్య, కనుకయ కిష్టయ్య, తాదూరి బాలవ్వ, తాదూరి కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అబ్రార్‌కు హసరంగ స్ట్రాంగ్ రిప్లై

ప్రత్యర్థి ఎవరైనా సరే ఆసియా కప్‌లో పాకిస్థాన్ ఆటగాళ్ల తీరు మాత్రం మారడం లేదు. కవ్వింపు చర్యలు మ్యాచ్ మ్యాచ్‌కూ పెరిగిపోతున్నాయి. తాజాగా శ్రీలంకతో మ్యాచ్‌లోనూ మైదానం హీట్ ఎక్కింది. శ్రీలంక బ్యాటింగ్ చేస్తున్న సమయంలో పాకిస్థాన్ బౌలర్ అబ్రార్ అహ్మద్, శ్రీలంక ప్లేయర్ వానిందు హసరంగను ఔట్ చేశాడు. అనంతరం హసరంగను రెచ్చగొట్టే విధంగా అబ్రార్ సెలబ్రేషన్ చేసుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ మ్యాచ్‌లో తొలుత శ్రీలంక బ్యాటింగ్‌కు దిగింది. అయితే లంక బ్యాటింగ్ అంత ఆశించిన స్థాయిలో సాగలేదు. 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి లంక కష్టాల్లో పడింది. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన హసరంగా, కమిందు మెండిస్‌తో జత కట్టాడు. అతడితో భాగస్వామ్యం నిర్మించే బాధ్యత తీసుకున్నాడు. 13 బంతుల్లోనే 15 పరుగులు బాది (2 ఫోర్లు) మంచి టచ్‌లో కనిపించాడు. అయితే అతడిని అబ్రార్ 12.1 ఓవర్ వద్ద ఓట్ చేశాడు. క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో అబ్రార్ తన అహంకారాన్ని ప్రదర్శించాడు. హసరంగ సిగ్నేచర్ సెలబ్రేషన్ (ఫోన్ కాల్)ను అబ్రార్ అనుకరించాడు. హసరంగను రెచ్చగొట్టే విధంగా అతడి వైపునకు కోపంగా చూస్తూ సెలబ్రేషన్ చేసుకున్నాడు. కాగా, 134 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో పాక్ అంత ఈజీగా నెగ్గలేదు. ఓపెనర్లు ఫర్హాన్ (24 పరుగులు), ఫకర్ జమాన్ (17) వేగంగా ఆడడంతో పాక్ త్వరగానే నెగ్గుతుందని అనిపించింది. కానీ, ఆరో ఓవర్లో ఒక బంతి గ్యాప్‌లో ఓపెనర్లిద్దరూ పెవిలియన్ చేరారు. 5.5 ఓవర్ వద్ద జమాన్ భారీ షాక్‌కు ప్రయత్నించగా, హసరంగ సూపర్ క్యాచ్ పట్టాడు. దీంతో పాక్‌కు కౌంటర్‌గా అబ్రార్ సెలబ్రేషన్‌ను హసరంగ అనుకరించాడు. రెండు చేతులు కట్టుకొని 'పెవిలియన్‌కు వెళ్లిపో' అన్నట్లు అబ్రార్ చేసే సెలబ్రేషన్‌ను హసరంగా అనుకరించాడు. దీంతో అబ్రార్ తల కిందకు దించుకున్నాడు. ఇలా అబ్రార్‌కు హసరంగ స్ట్రాంగ్ రిప్లై ఇచ్చాడు. ఈ ఇద్దరి మధ్య జరిగిన హీట్ సీన్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కష్టం మీద నెగ్గింది. 134 రన్స్‌ను 18 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇక మ్యాచ్ అనంతరం షేక్‌హ్యాండ్ ఇచ్చుకునే సమయంలో హసరంగ- అబ్రార్ ఒకరినొకరు ఎదురుపడ్డారు. మళ్లీ ఏదైనా గొడవ జరుగుతుందా అని అందరూ అనుకున్నారు. కానీ, అలాంటిది ఏమీ జరగలేదు. ఇద్దరూ క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి ఇరువురు ఒక హగ్ ఇచ్చుకున్నారు.

# పాకిస్థాన్ ఫైనల్ అవకాశాలు సజీవం

సూపర్ 4లో తమ రెండో మ్యాచ్‌లో నెగ్గిన పాకిస్థాన్ ఫైనల్ అవకాశాలను పాకిస్థాన్ సజీవంగా ఉంచుకుంది. తొలి మ్యాచ్‌లో భారత్‌తో ఓడిన పాక్, తాజాగా శ్రీలంకతో పోరుతో నెగ్గింది. 134 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని పాక్ అతి కష్టంమీద ఛేదించింది. చిన్న టార్గెట్‌కే పాకిస్థాన్ చెమటోడ్చింది. 18ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి పాక్ లక్ష్యాన్ని అందుకుంది. నవాజ్ (38లి



పరుగులు బీ 24 బంతుల్లో 3%ఇ4, 3ఇ%6), తలాత్ (32లి పరుగులుబీ 30 బంతుల్లో 4%ఇ%4) పాక్ విజయంలో కీలక పాత్ర పోషించారు. లంక బౌలర్లలో తీక్షణ, హసరగం చెరో 2 వికెట్లు, చమీర 1 వికెట్ పడగొట్టారు. శ్రీలంకను తక్కువ స్కోర్‌కే పరిమితం చేసిన పాకిస్థాన్, బ్యాటింగ్‌లో అంత ఈజీగా రాణించలేదు. ఓ దశలో 11.1 ఓవర్లకు 80 పరుగులే చేసి 5 వికెట్లు కోల్పోయింది. దీంతో మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. కానీ నవాజ్, తలాత్ జాగ్రత్తగా ఆడారు. నెమ్మదిగా పరుగులు చేస్తూ విజయం వైపు నడిపారు. అతి కష్టంమీద విజయం అందించి, పాక్‌ను ఫైనల్ రేసులో నిలిపారు. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 8 వికెట్ల నష్టానికి 133 పరుగులే చేయగలిగింది. అఫ్రిది ధాటికి 18 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. నిసంక (8 పరుగులు), కుషాల్ మెండీస్ (0) ఔటయ్యారు. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. కెప్టెన్ అసలంక (20 పరుగులు), కుశాల్ పెరీరా (15 పరుగులు) ఇన్నింగ్స్‌ను కాస్త చక్కదిద్దారు. ఆ తర్వాత మళ్లీ పట్టు కోల్పోయింది. కమిందు మెండిస్ (50 పరుగులుబీ 44 బంతుల్లో 3%ఇ4, 2ఇ%6) పోరాటంతో శ్రీలంక ఆ మాత్రం గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. ఓ దశలో 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన ఆ జట్టును కమిందు ఆదుకున్నాడు. చివర్లో హసరంగ (15 పరుగులు), కరుణరత్నే (17) తలో చేయి వేశారు. పాక్ బౌలర్లలో షహీన్ షా అఫ్రిది 3, రవూఫ్, హుస్సేన్ తలాత్ 2 వికెట్లతో ఆ జట్టును దెబ్బతీశారు.



## ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో అభిషేక్ శర్మ

### 907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్ ప్లేస్‌లో

ఆసియా కప్‌లో రాణిస్తున్న టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. 907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అతడి తర్వాత ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ (844 రేటింగ్స్) రెండో ప్లేస్‌లో ఉన్నాడు . ఇక టీమ్‌ఇండియా మరో యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. 791 రేటింగ్స్‌తో ప్రస్తుతం తిలక్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. కెప్టెన్ సూర్యకమార్ కూడా (729 రేటింగ్స్) ఒక స్థానం మెరుగుపర్చుకొని ఆరో ప్లేస్ దక్కించుకున్నాడు. ఇలా టాప్ -10లో ముగ్గురు టీమ్‌ఇండియా ప్లేయర్లు ఉన్నారు. 25ఏళ్ల అభిషేక్ గతేడాదే అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అప్పట్నుంచి 21 మ్యాచ్‌లు ఆడిన అభిషేక్ 197.21 స్ట్రైక్ రేట్‌తో 708 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. తాజా ర్యాంకింగ్స్‌తో అభిషేక్ అరుదైన రికార్డ్ సాధించాడు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో 900 రేటింగ్ పాయింట్లు సాధించిన భారత మూడో బ్యాటర్‌గా అరుదైన ఘనత సాధించాడు. అభిషేక్ కంటే ముందు సూర్యకుమార్ యాదవ్ 912, విరాట్ కోహ్లీ (909 ఆల్‌టైమ్ బెస్ట్) ఉన్నారు. భారత్ వచ్చే నెలలో ఆస్ట్రేలియా పర్యటను వెళ్లనుంది. ఈ పర్యటనలో మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రస్తుతం టీ20 జట్టులో ఉన్న అభిషేక్, ఈ పర్యటనతో వన్డేల్లోనూ అరంగేట్రం చేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అతడి పేరను వన్డే సిరీస్‌కు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే మరో యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ గురించి ప్రస్తుతానికైతే ఎలాంటి అప్డేట్ లేజు. కానీ అభిషేక్‌ను ఎంపిక చేస్తారని మాత్రం తెలుస్తోంది. మరోవైపు బౌలింగ్ విభాగంలో పాకిస్థాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ ఏకంగా 12 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్‌లో రాణిస్తున్న అబ్రార్ ర్యాంక్‌లో భారీ మార్పు వచ్చింది. అతడు 12 స్థానాలు మెరుగుపర్చుకొని టాప్ 5లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం 703 రేటింగ్స్‌తో నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రహ్మాన్ (660 రేటింగ్స్) ఆరు స్థానాలు మెరుగుపడి టాప్ 10లోకి ఎంట్రీ ఇచ్చాడు. ప్రస్తుతం అతడు 9వ ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. ఇక ఈ లిస్ట్‌లో భారత్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (747 రేటింగ్స్)తో టాప్‌లో ఉన్నాడు.

# అమెరికా క్రికెట్‌పై ఐసీసీ వేటు!

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఇటీవల అమెరికా క్రికెట్ సభ్యత్వాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఐసీసీ తమ ప్రకటనలో ఈ సస్పెన్షన్‌కు గల పలు ప్రధాన కారణాలను స్పష్టం చేసింది. అమెరికా క్రికెట్ సంస్థ తమ సభ్యత్వ బాధ్యతలను నియమాలను సరిగా పాటించడంలో పదే పదే విఫలమైంది. ఒక పటిష్టమైన పాలనా వ్యవస్థను రూపొందించుకోవడంలో విఫలం కావడం ఈ నిర్ణయానికి ముఖ్యం కారణం. అమెరికా క్రికెట్ యునైటెడ్ స్టేట్స్ ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ (%ఖుూ్రాజ%) నుండి నేషనల్ గవర్నింగ్ బాడీ (%చీ+దీ%) హెూదా పొందలేకపోయింది. ఇది ఒక జాతీయ క్రీడా సంస్థకు తప్పనిసరి. అమెరికా క్రికెట్ తీసుకున్న కొన్ని చర్యలు అమెరికాలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ క్రికెట్ క్రీడకు చెడ్డపేరు తెచ్చిపెట్టాయి. ఇది కూడా సస్పెన్షన్‌కు ఒక ప్రధాన కారణం. ఈ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఐసీసీ ఒక సంవత్సరం గడువు ఇచ్చినా, అమెరికా క్రికెట్ దాన్ని పాటించలేకపోయింది. అందుక, ఈ క్రీడ దీర్ఘకాల ప్రయోజనాలను కాపాడేందుకు సస్పెన్షన్ తప్పనిసరైందని ఐసీసీ పేర్కొంది. ఈ సస్పెన్షన్ అమెరికా జాతీయ జట్ల ఆటగాళ్లను ప్రభావితం చేయకుండా ఐసీసీ చర్యలు తీసుకుంది. అమెరికా పురుషుల, మహిళల జట్లు యథావిధిగా ఐసీసీ టోర్నమెంట్లలో పాల్గొనడానికి అనుమతించింది. దీనితో పాటు లాస్ ఏంజెల్స్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చాలనే ప్రయత్నాలు సజావుగా సాగేలా చూడటానికి కూడా ఐసీసీ హామీ ఇచ్చింది. ప్రస్తుతానికి జాతీయ జట్ల నిర్వహణ, పరిపాలన బాధ్యతలను తాత్కాలికంగా ఐసీసీ లేదా దాని ప్రతినిధులు పర్యవేక్షిస్తారు. దీని వల్ల




ఆటగాళ్లకు మద్దతు లభించడంతో పాటు భవిష్యత్తు టోర్నమెంట్లకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సన్నాహాలు చేసుకోవచ్చు. అమెరికా క్రికెట్ తమ సభ్యత్వాన్ని తిరిగి పొందడానికి ఐసీసీ ఓ మార్గాన్ని చూపించింది. దీని కోసం ఒక సాధారణీకరణ కమిటీని ఏర్పాటు చేస్తారు.

ఈ కమిటీ అమెరికా క్రికెట్‌తో కలిసి పనిచేసి, పాలనాపరమైన, ఆర్థికపరమైన, నియమ నిబంధనలకు సంబంధించిన సంస్కరణలను అమలు చేయడానికి మార్గనిర్దేశం చేస్తుంది. ఈ సంస్కరణలు ఎంతవరకు పురోగతి సాధించాయో కూడా ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. ఈ కమిటీ సూచనలను అమలు చేసి ఐసీసీకి సంతృప్తి కలిగేలా సంస్కరణలు చేపడితేనే అమెరికా క్రికెట్ సభ్యత్వం తిరిగి పునరుద్ధరించబడుతుంది. అమెరికాలో క్రికెట్‌కు సంబంధించిన వివాదాలు ఇదే మొదటి సారి కాదు. గతంలో ఉన్న యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా క్రికెట్ అసోసియేషన్ సంస్థను కూడా ఇదే తరహా పాలనా వైఫల్యాల కారణంగా 2017లో ఐసీసీ బహిష్కరించింది. దాని స్థానంలో అమెరికా క్రికెట్ ఏర్పడింది. 2024లో వెస్టిండీస్‌తో కలిసి టీ20 ప్రపంచ కప్ ను విజయవంతంగా నిర్వహించినప్పటికీ.. అమెరికా క్రికెట్ బోర్డు తమ అంతర్గత సమస్యలను పరిష్కరించుకోలేకపోయింది. గత సంవత్సరం ఐసీసీ వార్షిక సమావేశంలో దీనికి ఒక ఏడాది గడువు ఇచ్చినా.. ఆ గడువు ముగియడంతో ఈ సస్పెన్షన్ నిర్ణయం తప్పనిసరైంది. ఈ తాజా పరిణామం అమెరికాలో క్రికెట్ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది.

## ఆస్ట్రేలియా గడ్డపై భారత అండర్ 19 జట్టు జైత్ర యాత్ర

ఆస్ట్రేలియా గడ్డపై భారత అండర్ 19 జట్టు దుమ్మురేపుతోంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆయుష్ మాత్రే సారథ్యంలోని భారత కుర్రాళ్ల జట్టు 51 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా అండర్ 19 టీమ్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉ ండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. వైభవ్ సూర్యవంశీ(68 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 70), విహాన్ మల్హోత్ర(74 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 70), అభిజ్ఞాన్ కుందు(64 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71) హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. కెప్టెన్ ఆయుష్ మాత్రే(0, 3/27) బ్యాటింగ్‌లో విఫలమైన బౌలింగ్‌లో మూడు వికెట్లు తీసాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత అండర్ 19 జట్టు 49.4 ఓవర్లలో 30 పరుగులకు ఆలౌటైంది. ఆస్ట్రేలియా అండర్ 19 బౌలర్లలో విల్ బైరమ్ మూడు వికెట్లు తీయగా.. యశ్ దేశ్‌ముఖ్ రెండు వికెట్లు పడగొట్టాడు. బార్టన్, స్నిల్లర్, జాన్ జేమ్స్, ఆర్యన్ శర్మ తలో వికెట్ తీసారు. అనంతరం ఆస్ట్రేలియా అండర్ 19 జట్టు 47.2 ఓవర్లలో 249 పరుగులకు ఆలౌటైంది. జయ్‌డెన్ డ్రాపర్(72 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లతో 107) సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది.



ఆర్యన్ శర్మ(44 బంతుల్లో 2 ఫోర్లతో 38) పర్వాలేదనిపించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత అండర్ 19 బౌలర్లలో ఆయుష్ మాత్రే(3/27) మూడు వికెట్లు తీయగా.. కాన్షిక్ చౌహాన్(2/50) రెండు వికెట్లు పడగొట్టాడు. కిషన్ కుమార్, ఆర్ఎస్ అంబ్రిష్, ఖిలన్ పటేల్, విహాన్ మల్హోత్ర తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో సూర్యవంశీ కొట్టిన ఓ సిక్సర్ స్టేడియం బయట పడింది.

ఇరు జట్ల మధ్య మూడో వన్డే శుక్రవారం బ్రిస్బేన్ వేదికగా జరగనుంది. అనంతరం ఇరు జట్ల మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. బ్రిస్బేన్ వేదికగానే సెప్టెంబర్ 30 నుంచి తొలి టెస్ట్, అక్టోబర్ 7 నుంచి మకే వేదికగా రెండో టెస్ట్ జరగనుంది.

# ఆసీస్‌కు భారీ ఆధిక్యం!

ఆస్ట్రేలియా-ఏతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ సిరీస్‌లో భారత బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. వెస్టిండీస్ పర్యటనకు ముందు సన్నాహకంగా ఈ సిరీస్ ఆడుతున్న భారత ఆటగాళ్లు తీవ్రంగా నిరాశపర్చారు. టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్(11), దేవదత్ పడిక్కల్(1), ధ్రువ్ జురెల్(1), తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి(1) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. సాయి సుదర్శన్(140 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 75) ఒక్కడే హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేయగా.. నారయణ్ జగదీషన్(45 బంతుల్లో 6 ఫోర్లతో 38)పర్వాలేదనిపించాడు. దాంతో భారత్-ఏ జట్టు 52.5 ఓవర్లలో 194 పరుగులకు కుప్పకూలింది. ఆస్ట్రేలియా బౌలర్లలో హెన్రీ థోర్న్టన్(4/36) నాలుగు వికెట్లు తీయగా.. టాడ్ మర్ఫీ(2/48) రెండు వికెట్లు పడగొట్టాడు. విల్ సథర్లాండ్, కోరీ రోచిసియోలి, కూపర్ కొన్నోల్లీ చెరో వికెట్ తీసారు. దాంతో ఆస్ట్రేలియాకు 226 పరుగుల భారీ



భాగస్వామ్యం దక్కింది. ఈ భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 16 పరుగులు చేసింది. క్రీజులో కెప్టెన్ నాథన్ మెక్‌స్వీనీ(11 బ్యాటింగ్) ఉండగా.. సామ్ కోన్‌స్టాన్(3), కాంప్‌బెల్ కెల్లవే(0), ఒలివర్ పీక్(1) నిరాశపర్చారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్, గుర్నూర్ బ్రార్, మానవ్ సుతార్ తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 420 పరుగుల భారీ స్కోర్ చేసింది. జాక్ ఎడ్వర్డ్స్(88), నాథన్ మెక్‌స్వీనీ(74), టాడ్ మర్ఫీ(76) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్(5/107) ఐదు వికెట్లు తీయగా. గర్నూర్ బ్రార్ (3/75) మూడు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ చెరో వికెట్ తీసారు. వెస్టిండీస్‌తో సిరీస్‌కు ముందు భారత ఆటగాళ్ల వైఫల్యం ఆందోళనకు గురిచేస్తోంది.

# లంక ఫైనల్ ఛాన్స్ క్లిష్టం

ఆసియాకప్ 2025లో గత ఎడిషన్ రన్నరప్ శ్రీలంక ప్రస్తానం దాదాపుగా ముగిసింది. చావో రేవోలాంటి మ్యాచ్ లో పాక్ చేతిలో 5 వికెట్లతో పరాజయం పాలైంది.



మంగళవారం దుబాయ్ లో జరిగిన సూపర్- 4 మ్యాచ్ లో టాస్ ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లంక.. బ్యాటింగ్ వైఫల్యంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 133 పరుగులు చేసింది. ఆల్ రౌండర్ కమిందు మెండిస్ సూపర్బ్ ఫిఫ్టీ (44 బంతుల్లో 50, 3 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. షాహిన్ షా అఫ్రిదికి మూడు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ను 18 ఓవర్లలోనే 5 వికెట్లకు 138 పరుగులు చేసి పాక్ పూర్తి చేసింది. ఆల్ రౌండర్ మహ్మద్ నవాజ్ (24 బంతుల్లో 38 నాటౌట్, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) బాధ్యాతాయుత ఇన్నింగ్స్ తో చివరికంటా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. బౌలర్లలో మహీషా తీక్షణ, వనిందు హసరంగాకు రెండేసి వికెట్లు దక్కాయి. తాజా ఓటమితో లంక టోర్నీ నుంచి దాదాపు నాకౌట్ కాగా, ఫైనల్ ఆశలను మాత్రం పాక్ సజీవంగా ఉంచుకుంది. బుధవారం భారత్, బంగ్లాదేశ్ మధ్య సూపర్-4 మ్యాచ్ జరుగుతుంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లంకను షాహిన్ షా అఫ్రిదీ దెబ్బ తీశాడు. ఆరంభంలోనే ఓపెనర్లు పతుమ్ నిసాంక (8), వికెట్ కీపర్ బ్యాటర్ కుశాల్ మెండిస్ డకౌట్ తో పెవిలియన్ కు పంపాడు. దీంతో 18 పరుగులకే ఓపెనర్ల వికెట్లను లంక కోల్పోయింది. ఈ దశలో కెప్టెన్ చరిత్ అసలంక (20) కాసేపు వికెట్ల పతనాన్ని ఆపే ప్రయత్నం చేశాడు. మరో ఎండ్ లో మాత్రం కమిందు.. ఒంటరి పోరాటం చేశాడు. వేగంగా స్ట్రైక్ రొటేట్ చేస్తూ, వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదాడు. అతనికి వనిందు హసరంగా (15), చమ్మిక కరుణరత్నే (17 నాటౌట్) చక్కని సహకారం అందించారు. ముఖ్యంగా కరుణరత్నే తో కలిసి 7వ వికెట్ కు 43 పరుగులను కమిందు నమోదు చేశాడు. ఈ క్రమంలో 43 బంతుల్లో ఫిఫ్టీని పూర్తి చేసుకున్నాడు. మిగతా బౌలర్లలో హారీస్ రవూఫ్, హుస్సేన్ తలత్ కు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేజింగ్ లో తలత్ జట్టును ఆదుకున్నాడు. బౌలింగ్ లో రెండు వికెట్లను తీసిన తలత్.. బ్యాటింగ్ లో అజేయంగా నిలిచి, జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అంతకుముందు చిన్న టార్గెట్ ఛేజింగ్ లో పాక్ తడబడింది. టాప్, మిడిలార్డర్ తడబడటంతో ఒకదశలో 80 పరుగులకు సగం వికెట్లు కోల్పోయింది. ఈ దశలో తలత్ (32 నాటౌట్) తో కలిసి నవాజ్ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ముఖ్యంగా హసరంగా బౌలింగ్ లో వరుసగా ఫోర్లతో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. అదే జోరులో అబేధ్యమైన ఆరో వికెట్ కు 58 పరుగులు జోడించాడు. దీంతో పాక్ విక్టరీని ఖాయం చేసుకుంది.

# సాక్ష్యం

CINEMA

హైదరాబాద్
గురువారం 25 సెప్టెంబర్ 2025






## కాన్‌ప్లెక్స్ సినిమాస్' లగ్జరియన్ థియేటర్ లాంచింగ్ ఈవెంట్‌లో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ

హైదరబాద్‌లోని పంజాగుట్ట ఏరియాలోని నాగార్జున సర్కిల్‌లో ఓ లగ్జరీ మల్టీప్లెక్స్‌ను బుధవారం (సెప్టెంబర్ 24) ఘనంగా ప్రారంభించారు. విజ్ఞాన్ యార్లగడ్డ, హర్ష కొత్తపల్లి, సుజిత్ రెడ్డి గోలి భాగస్వామ్యంలో నిర్మించిన కాన్‌ప్లెక్స్ సినిమాస్ లగ్జరియన్ థియేటర్‌ను తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, ఎస్. రాధాకృష్ణ (చినబాబు), నిర్మాత నాగవంశీ, ప్రణీత్ గ్రూప్ ఎండీ నరేంద్ర కామరాజు ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ .. 'కాన్‌ప్లెక్స్ సినిమాస్ లగ్జరియన్ థియేటర్‌ను నిర్మించిన విజ్ఞాన్ యార్లగడ్డ, హర్ష కొత్తపల్లి, సుజిత్ రెడ్డి గోలి అభినందనలు. ఈ థియేటర్ చాలా బాగుంది. ప్రతీ ఒక్కరూ ఒక్కసారైనా ఈ మల్టీప్లెక్స్‌ను సందర్శించాలని కోరుకుంటు న్నాను. ఈ కార్యక్రమానికి సినీ హీరో సిద్ధు, నిర్మాతలు చినబాబు, నాగవంశీ గార్లు రావడం ఆనందంగా ఉంది' అని అన్నారు. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ .. "కాన్‌ప్లెక్స్ సినిమాస్ లగ్జరియన్ థియేటర్ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించినందుకు థాంక్స్. థియేటర్ చాలా బాగుంది. స్క్రీన్ చాలా నచ్చింది. ఈ రోజు ఇక్కడికి రావడం నాకు చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

## లెజెండరీ సింగర్ జుబీన్ గార్గ్‌కు హీరోయిన్ భైరవి అర్ధ్య డేకా ఘన నివాళి

హైదరాబాద్‌లో జుబీన్ గార్గ్ సంతాప సభ

తెలుగుతో పాటు 40కి పైగా భాషల్లో 38 వేలకు పైగా పాటలు పాడిన జుబీన్ గార్గ్

స్కూబా డైవింగ్ ప్రమాదంలో 53 ఏళ్ల జుబీన్ గార్గ్ కన్నుమూత

సింగపూర్‌లో స్కూబా డైవింగ్ చేస్తూ ప్రాణాలు కోల్పోయిన భారతీయ లెజెండరీ సింగర్ జుబీన్ గార్గ్ స్మారక సంతాప సభ హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగింది. ఈ సందర్భంగా హీరోయిన్ భైరవి అర్ధ్య డేకా ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. తెలుగుతో పాటు 40కి పైగా భాషల్లో 38 వేలకు పైగా పాటలు పాడి కోట్లాది అభిమానుల హృదయాలను గెలుచుకున్న అరుదైన ప్రతిభావంతుడు జుబీన్ గార్గ్ ఆకస్మిక మరణం పట్ల భైరవి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ— "భారతీయ చిత్ర పరిశ్రమ ఒక గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. ఇది సినీ అభిమానులకు తీరని లోటు. జుబీన్ మన కాలంలోని అత్యుత్తమ గాయకుల్లో ఒకరు. ఆయన కేవలం కళాకారుడే కాదు, పేదలకు చేయూతనిచ్చిన మహానుభావుడు కూడా. అస్సాంలో ప్రజలు ఆయనను దేవుడిలా ఆరాధిస్తారు," అని తెలిపారు. జుబీన్ గార్గ్ అసమానమైన సహకారాన్ని గుర్తిస్తూ, ఆయన వారసత్వాన్ని రాబోయే తరాలకు సజీవంగా ఉంచేందుకు ప్రత్యేక స్మారక ట్రస్ట్ స్థాపనకు భూమిని కేటాయించినందుకు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మకు భైరవి కృతజ్ఞతలు





తెలిపారు. సంగీత దర్శకుడు, నిర్మాత, దర్శకుడు, నటుడు వంటి విభిన్న రంగాల్లో తన ప్రతిభను చూపిన జుబీన్ గార్గ్ భారతీయ సినీ ప్రపంచానికి ఎనలేని సేవలు అందించారు. తెలుగులో కూడా ఆయన గుర్తుండిపోయే పాటలు పాడారు. హీరో నితిన్ నటించిన "టక్కరి"లోని 'యేలే యేలే', "విక్టరీ" సినిమాలోని 'ఓ బ్యాచిలర్', రామ్ పోతినేని "మస్కా" మూవీలోని 'గుండె గోదారిలా' వంటి పాటలను పాడి తెలుగు ప్రేక్షకులను అలరించారు. ఈ పాటలను పాడే అవకాశం దివంగత సంగీత దర్శకుడు చక్రి ఇచ్చారు. ఇటీవల (సెప్టెంబర్ 19న) ఈశాన్య ఉత్సవంలో పాల్గొనేందుకు సింగపూర్‌లో వెళ్ళిన జుబీన్ గార్గ్.. స్కూబా డైవింగ్ చేస్తుండగా ప్రమాదం జరిగింది. జుబీన్ గార్గ్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆస్పత్రిలో మరణించారు. ఈ ఘటన భారతీయ చిత్ర పరిశ్రమను విషాదంలోకి నెట్టింది.



## హీరో శ్రీకాంత్ చేతుల మీదుగా 'ఓ.. చెలియా' టీజర్ విడుదల

ఎస్ఆర్ఎస్ మూవీ క్రియేషన్స్, ఇందిరా దేవీ ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద రూపాశ్రీ కొపురు నిర్మిస్తున్న చిత్రం 'ఓ.. చెలియా'. నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీకి కథ, కథనం, దర్శకత్వ బాధ్యతల్ని ఎం. నాగ రాజశేఖర్ రెడ్డి నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన పోస్టర్లు, గ్లింప్స్, సాంగ్స్ ఇలా అన్నీ కూడా జనాల్లోకి బాగానే రీచ్ అయ్యాయి. రీసెంట్‌గా రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీద 'ఓ.. చెలియా' నుంచి ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేయడం, అది వైరల్ అవ్వడం అందరికీ తెలిసిందే. ఇక తాజాగా 'ఓ.. చెలియా' నుంచి టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌ను హీరో శ్రీకాంత్ రిలీజ్ చేసి చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. టీజర్ రిలీజ్ చేసిన అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ.. "ఓ చెలియా' మూవీ టీజర్‌ను లాంఛ్ చేశాను. నాకు టీజర్ చాలా నచ్చింది. యంగ్ టీం అంతా కలిసి ఈ మూవీని తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది. దర్శక, నిర్మాతలకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు. 'ఓ.. చెలియా' టీజర్‌ను గమనిస్తుంటే.. హారర్, లవ్, యాక్షన్ జానర్లను మిక్స్ చేసినట్టుగా కనిపిస్తోంది. భయపెట్టించే అంశాలు చాలానే ఉన్నాయని అర్థం అవుతోంది. ఇక ఈ హారర్ కాన్సెప్ట్‌లో చేసిన ఈ ప్రేమ కథ ఏంటి? మధ్యలోకి ఈ దెయ్యాల కాన్సెప్ట్ ఎలా వచ్చింది? అన్న ఆసక్తికరమైన అంశాలతో ఉత్కంఠభరితంగా ఈ మూవీని తెరకెక్కించారని తెలుస్తోంది. ఈ టీజర్‌లో సురేష్ బాలా కెమెరా వర్క్, ఎంఎం కుమార్ ఆర్ఆర్ హైలెట్ అవుతోంది. ఈ చిత్రానికి ఉపేంద్ర ఎడిటర్‌గా పని చేశారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

## సైయారా మోజులో కొట్టుకుపోయిన తన్వి ది గ్రేట్

శ్రమ వృధా అయ్యిందంటూ అనుపమ్ ఖేర్ ఆవేదన

ఇటీవల విడుదలై యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న చిత్రం 'సైయారా' . చిన్న సినిమాగా వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఈ విజయం పై ప్రముఖ నటుడు, దర్శకుడు అనుపమ్ ఖేర్ కొంత అసమనంగా ఉన్నారు. కారణం తాను దర్శకత్వం వహించిన 'తన్వి ది గ్రేట్' కూడా అదే రోజు విడుదలైంది, కానీ 'సైయారా' హిట్ కావడంతో..తన సినిమా ఎవరు గుర్తించలేదు..దీంతో 'తన్వి ది గ్రేట్' కోసం నాలుగేళ్లు కష్టపడ్డాను. ఒక సంవత్సరం స్క్రిప్ట్ రాయడానికి, ఇంకో సంవత్సరం సంగీతానికి సమయం కేటాయించాను. కానీ 'సైయారా' తో పాటు– మా సినిమా విడుదల కావడం దురదృష్టం 'తన్వి ది గ్రేట్' డిజాస్టర్‌గా మిగిలిపోయింది. నా వెంట ఉన్న 200 మందికి పైగా టీమ్ సభ్యుల కష్టం వృధా అయిందని అనుపమ్ చెప్పారు. అదే సందర్భంలో ఆయన సినిమా ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి కూడా ప్రస్తావించారు.. విడుదలకు



ముందే ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నాం. భారీ బడ్జెట్ కావడంతో ఖర్చుల కోసం స్నేహితుల సహాయం తీసుకున్నా. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శించాం, రాష్ట్రపతికి కూడా చూపించాం. అందరూ ప్రశంసించారు కానీ, ప్రేక్షకులు మాత్రం గుర్తించలేదు.. ఒకటి మాత్రం అర్థం అయింది. ప్రపంచం ఒక ప్రేమకథను చూడాలనుకుంది. అందుకే 'సైయారా' విజయాన్ని సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలో పరిస్థితులు ఇలాగే ఉంటాయి. రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే, విజయం సాధించిన చిత్రం కోసం.. ఇంకో సినిమా 400 థియేటర్లలో రిలీజ్ అయిన కూడా పట్టించుకోరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## అక్టోబర్ 10న 'ఎర్రచీర'ను అందరూ తప్పక చూడండి : డైరెక్టర్ జ్యోతి కృష్ణ

దీపావళికి వారం ముందే అక్టోబర్ 10న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న "ఎర్రచీర – ది బిగినింగ్" సినిమా

బేబి డమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్టైన్మెంట్స్ -శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "ఎర్రచీర - ది బిగినింగ్". ఈ సినిమాలో నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటించింది. "ఎర్రచీర - ది బిగినింగ్" మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించారు.

మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కింది. ఈ సినిమా బిజినెస్ షో చూసిన తర్వాత డిస్ట్రిబ్యూటర్లందరూ సినిమా అద్భుతంగా ఉందని సినిమా తీసుకునేందుకు ముందుకు వచ్చారు. సినిమా కంటెంట్ డివోషనల్ టచ్ ఉన్న కంటెంట్ కావడంతో ఈ సినిమాని దీపావళి కానుకగా వారం ముందే.. అంటే అక్టోబర్ 10వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవలే ఈ సినిమా సెన్సార్ కూడా పూర్తి చేసుకుంది. సినిమా చూసిన సెన్సార్ టీమ్ చిత్ర బృందాన్ని అభినందించారు. ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్ హైలైట్ గా నిలిచాయన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు సుమన్ బాబు మాట్లాడుతూ.. సినిమా చూసిన వారందరూ అద్భుతంగా ఉందని కొనియాడారని అన్నారు. సినిమా ఆలస్యం కావచ్చు కానీ కంటెంట్ మాత్రం ఖతర్నాక్ గా



ఉందని చూసినవారు వెల్లడించారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు హారర్ బ్యాక్ డ్రాప్ లో మదర్ సెంటిమెంట్ తో తీసిన ఈ లేడీ ఓరియేంటెడ్ సినిమా అందరూ కలిసి చూసే కుటుంబ కథా చిత్రంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ తప్పకుండా థియేటర్ కి వచ్చి చూడాలని కోరారు. ప్రమోషన్స్ జోరు పెంచుతున్నామని, అక్టోబర్ 3న రిలీజ్ ట్రైలర్ విడుదల చేసి, అక్టోబర్ 5 న విజయవాడలో గ్రాండ్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తామని తెలిపారు. ఎర్ర చీర ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర దర్శకుడు సుమన్ బాబు హరిహర వీరమల్లు డైరెక్టర్ జ్యోతి కృష్ణను కలిసి సినిమా ట్రైలర్ ను చూపించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జ్యోతి కృష్ణ మాట్లాడుతూ.. ఎర్ర చీర ట్రైలర్ చాలా బాగుందని, సినిమా అక్టోబర్ 10న విడుదల అవుతోందని, అందరూ తప్పకుండా థియేటర్లలో చూడాలని చెప్పారు. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్ కు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## 'భూతం ప్రేతం' టైటిల్, ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేసిన సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి

సృజన ప్రొడక్షన్స్ బ్యానర్ పై బి. వెంకటేశ్వర రావు నిర్మించిన చిత్రం 'భూతం ప్రేతం'. రాజేష్ ధృవ దర్శకత్వంలో రాబోతోన్న ఈ ప్రాజెక్ట్‌లో




యాదమ్మ రాజు, గల్లీబాయ్ భాస్కర్, బిగ్ బాస్ ఇమాన్యుయేల్, బల్వీర్ సింగ్, గడ్డం నవీన్, పవన్ శెట్టి, రాజేష్ ధృవ, రాధిక అచ్యుత్ రావు నటించారు. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్, గ్లింప్స్‌ను సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి రిలీజ్ చేశారు. 'భూతం ప్రేతం' టైటిల్, ఫస్ట్ లుక్ రిలీజ్ చేసిన అనంతరం అనిల్ రావిపూడి మాట్లాడుతూ .. "భూతం ప్రేతం' ఫస్ట్ లుక్ లాంఛ్ చేశాను. యాదమ్మ రాజు, భాస్కర్, నా టీం కోసం నేను లాంఛ్ చేశాను. టైటిల్, ఫస్ట్ లుక్ చాలా బాగుంది. సినిమా టీంకు ఆల్ ది బెస్ట్. పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. 'భూతం ప్రేతం' అనే టైటిల్ చూస్తుంటే హారర్, కామెడీ అని అర్థం అవుతోంది. ఇక ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చూస్తుంటే ఓ ఐదుగురు కుర్రాళ్లు.. భూతానికి, ప్రేతానికి చిక్కినట్టుగానే కనిపిస్తోంది. ఆ భూతం నుంచి ఈ కుర్రాళ్లు ఎలా బయటపడ్డారు? అనే కథను నవ్విస్తూ, భయపెట్టేలా మలిచారని అర్థం అవుతోంది. ఈ ఏడాదిలోనే 'భూతం ప్రేతం' మూవీని ఆడియెన్స్ ముందుకు తీసుకు వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మూవీకి కెమెరామెన్ యోగేష్ గౌడ, ఎడిటర్ ఉజ్వల్ చంద్ర, మ్యూజిక్ గిరీష్ హోతుర్ అందిస్తున్నారు. త్వరలోనే మరిన్ని అప్డేట్‌లతో మేకర్లు ఆడియెన్స్ ముందుకు రానున్నారు.






## నేడు విడుదలవుతున్న పవన్ ఓజి

పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన చిత్రం 'ఓజీ' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తోన్న ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం కోసం 'మిరాయ్' నిర్మాత విశ్వప్రసాద్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 12న తేజ సజ్జా నటించిన 'మిరాయ్' ప్రపంచవ్యాప్తంగా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికీ ఈ చిత్రం ప్రదర్శితమవుతోన్న థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత విశ్వప్రసాద్ పవన్‌కల్యాణ్ కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 25న 'మిరాయ్' థియేటర్స్ కొన్నింటిలో 'ఓజీ'ని ప్రదర్శించేందుకు అనుమతి ఇచ్చారు. మళ్లీ సెప్టెంబర్ 26 నుంచి యధాతథంగా ఆ థియేటర్స్‌లో 'మిరాయ్'ను ప్రదర్శించనున్నారు. దీంతో విశ్వప్రసాద్ నిర్ణయంపై పవన్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నార్త్ అమెరికాలో ఓజీ సినిమా డిజిటల్ ప్రింట్‌లు ఇంకా అందలేదని, కొన్ని కారణాల వల్ల కెనడాలో ఓజీ సినిమాను ప్రదర్శించడం లేదని ఇటీవల నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు వీటికి లైన్ క్లియరైంది. ప్రింట్‌లు అందినట్లు- డిస్ట్రిబ్యూటర్లు ఎక్స్ వేదికగా తెలిపారు.

## పవన్ అభిమానుల సందడే సందడి

హైదరాబాద్ ప్రసాద్ ఐమాక్స్ వద్ద పవన్ కల్యాణ్ అభిమానులు సందడి చేశారు. పవన్ నటించిన ఓజీ గురువారం విడుదల కానున్న సందర్భంగా అభిమానులు ఐమాక్స్ వద్ద భారీ కటౌట్‌ను ఏర్పాటు- చేసి బాణాసంచా వెలుగుల్లో దాన్ని ఆవిష్కరించారు. అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ప్రసాద్ ఐమాక్స్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. మరోవైపు బుధవారం రాత్రి 10 గంటల నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఓజీ ప్రీమియర్ షోలు ప్రదర్శించనున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ యాక్షన్ మూవీ ఓజి సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ప్రీమియర్ షోస్ టికెట్స్ కు ఎక్కడాలేని డిమాండ్ ఉంది. మరి ముఖ్యంగా నైజాంలో ఒక్కో టికెట్ రూ. 1200 నుండి రూ. 2000 వరకు పలుకుతోందట. పవర్ స్టార్ కొడుకు అకిరా నందన్ క్షపే సినిమాను ఎక్కడ చూడబోతు న్నాడు అనే క్యూరియాసిటీ- అందరిలోనూ నెలకొంది. అకిరా హైదరాబాద్ బాలానగర్ లో ఉన్న మైత్రి విమల్ థియేటర్ లో చూడబోతున్నాడు. అకిరాతో పాటు- దర్శక దిగ్గజం రాజమౌళి, కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కూడా ఈ ప్రీమియర్ కు రాబోతున్నాట్టు- తెలుస్తోంది. అకిరా వస్తుండడంతో ఈ ప్రీమియర్ ను భారీ స్థాయిలో సెలెబ్రేట్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు పవర్ స్టార్ అభిమానులు. మరోవైపు అనకాపల్లి నుండి అమెరికా వరకు ఓజి సెలెబ్రేషన్స్ ను కనివిని ఎరుగని రీతిలో చేస్తున్నారు ఫ్యాన్స్. వింటేజ్ పవన్ కళ్యాణ్ ను మరోసారి సిల్వర్ స్క్రీన్ పై చూడబోతున్నామని ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్నారు.

## సాయిపల్లవికి కలైమామణి పురస్కారం

తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. సాయి పల్లవి, ఏస్‌జే సూర్యలతో పాటు- మరో 90 మందికి ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. కళారంగంలో ప్రతిభ కనబరుస్తోన్న వారికి ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందిస్తారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను ఏడాదికి 30 మందికి చొప్పున బుధవారం 90 మంది కళాకారులకు ప్రభుత్వం కలైమామణి అవార్డులు ప్రకటించింది. 2021 సంవత్సరానికి గాను నటి సాయిపల్లవి, నటుడు, దర్శకుడు ఎస్.జె.సూర్య సహా ఐదుగురు అవార్డును సొంతం చేసుకున్నారు. 2023కు సంగీత దర్శకుడు అనిరుధ్‌తో పాటు- మరో ఆరుగురు కలైమామణి పురస్కారాన్ని అందుకోనున్నారు. జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె.ఏసుదాస్‌కు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పురస్కారాన్ని ప్రకటించారు. అక్టోబరులో ఈ పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756